జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.

వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 358 విశాఖపట్నం సోమవారం 12 సెప్టెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ప్రాణం ఉన్న మిషన్లు..

10మందిలో ఏడుగురికి తీవ్ర అనారోగ్యం



భారత్‌లో సాఫ్ట్‌వేర్, ఐటీ రంగాల ఉద్యోగులు అంచెలంచెలుగా ప్రత్యామ్నాయ మార్గాలు వెదుక్కుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం బయట ప్రపంచంలో ప్రచారం జరుగుతున్న స్థాయిలో వాస్తవానికి వారికి జీతభత్యాలు లభిం చడం లేదు. అదికాక పగలూరాత్రీ షిఫ్ట్‌ల్లో మిషన్లుగా పని చేయిస్తున్నారు. సాధారణంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలంటే కంప్యూటర్లు, కాన్ఫరెన్స్‌లు, కెఫ్టేరియాలు, వీకెండ్ పార్టీలన్న భావముండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. పైగా ఐటీ ఉద్యోగు లు తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమౌ తున్నారు. తాజాగా ఓ ప్రముఖ సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రతి పదిమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగు ల్లో ఏడుగురి కండరాలు అత్యంత బలహీనంగా ఉన్నట్లు తేలింది. ఆహారపుటలవాట్లు, మారిన జీవన శైలి, ప్రొటీన్లు సమృద్ధిగా తీసుకోకపోవ డం, సరైన వ్యాయామాలు లేకపోవడమే ఇందు క్కారణంగా గుర్తించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో అత్యధికులు ఇప్పుడు సుగర్, బీపీ, అల్సర్ వంటి సమస్యలతో సతమతమౌతున్నారు. ప్రతి పది మందిలో నలుగురు వెన్ను సంబంధిత వ్యాధు లతో ఇబ్బందిపడుతున్నారు. అలాగే ప్రతి పది మందిలో ఇద్దరికి మానసిక పరిస్థితుల్లో మార్పు లొచ్చినట్లు గుర్తించారు. అన్నింటికి మించి వీరికి భవబంధాలతో సంబంధాలు తెగిపోయాయి. పరిసర పరిజ్ఞానం కొరవడింది. సమాజంలో, దేశంలో, ఆఖరకు కుటుంబంలో జరుగుతున్న పరిణామాలపై కూడా అవగాహన లేకుండా పోతోంది. సాధారణంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే చేరగానే ఆరంకెల మొత్తంలో జీతముంటుందని ప్రచారం జరుగుతోంది. కానీ ఇలా.. ఆరంకెల జీతాన్ని పొందగలిగే నిపుణులు కొందరు మాత్రమే. మొత్తం ఉద్యోగుల్లో 15శాతానికి లోబడే ఏడాదికి 12లక్షలకు పైబడ్డ వేతనాల్ని పొందుతున్నారు. పైగా ఈ సంస్థల్లో అత్యధికంగా అమెరికాలో కేంద్ర కార్యాలయాల్ని నిర్వహిస్తున్నాయి. దీంతో అక్కడి ఆదాయపు పన్ను నిబంధనలకనుగుణంగా వీరి జీతభత్యాల్లో కోతలు పడుతున్నాయి. కొవిడ్ అనంతరం వీరి పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. వేతనాలు పెరగకపోగా రోజూ అదనంగా పని చేయాల్సి వస్తోంది. ప్రతి ఏటా చివర్లో ఐటీ కంపెనీలు ఉద్యోగుల పనితీరును సమీక్షిస్తుంటాయి. ఇందులో ఉద్యోగులకు రేటింగ్ ఇస్తుంటాయి. అందుకనుగుణంగా కొందర్ని తప్పిస్తున్నారు. ఇప్పుడు ఈ భయం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. జీతాల పెంపు లేకున్నా కనీసం ఉద్యోగం నుంచి తొలగించొద్దంటూ పలువురు ఐటీ, సాఫ్ట్‌వేర్ నిపుణులు తమ సంస్థల్ని ప్రాధేయపడే పరిస్థితి ఏర్పడింది. ఇంజనీరింగ్‌లో ఐటీ, ఈసీఈ విభాగ విద్యార్థులతో పాటు ఇతర విభాగాల్లో పూర్తి చేసిన వారు కూడా ప్రత్యేక తర్ఫీదు పొంది గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం వెంపర్లాడేవారు. ఇప్పుడు ఈసీఈ ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా ప్రత్యామ్నాయాల వైపు దృష్టి పెడుతున్నారు. గత కొంతకాలంగా ఐటీ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను వదిలి వ్యవసాయం, ఇతర వ్యాపారాల్లో స్థిరపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. సాధారణగా కర్మాగారాల్లో ఓ గంట అదనంగా కార్మికులు పనిచేస్తే దేశంలో పలు ఉద్యమాలు జరిగాయి. కానీ కార్పొరేట్ దిగ్గజాలైన సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఇప్పుడు రోజూ 12నుంచి 14గంటలు పని చేయిస్తున్నారు. ఒకప్పుడు (మిగతా 2లో..)

కృష్ణంరాజు మృతి పట్ల ప్రముఖుల సంతాపం

అమరావతి : కేంద్ర మాజీ మంత్రి, రెబెల్ స్టార్ కృష్ణం రాజు మృతివట్ల ఏపీకి చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు. ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. (మిగతా 2లో..)

ఏపీలో కళకళలాడుతున్న జలాశయాలు..

అమరావతి : ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏపీలోని జలాశయాలు నిండుకుండల్ల తలపిస్తున్నాయి. వరద నీరు భారీగా వచ్చి చేరుతుండడంతో ప్రధాన జలాశయాల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్?కు వరద కొనసాగుతుంది. అధికారులు బ్యారేజ్ 70 గేట్లు పూర్తిగా ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. మొదటి ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 4,12,769 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో 2,32,723 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 3,35,786 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగాను ప్రస్తుతం: 884.20 అడుగులుగా ఉంది. నీటి నిల్వ 215.8070 టీఎంసీలకు ప్రస్తుతం: 210.9946 టీఎంసీలుగా కొనసాగుతుంది. కర్నూలు జిల్లాలోని తుంగభద్ర జలాశయం 10 గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ ఇన్?ఫ్లో 38,567 క్యూసెక్కులు కాగా, ఔట్?ఫ్లో 32,402 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. తుంగభద్ర పూర్తి నీటిమట్టం 1633 అడుగులుగా ఉండగా, ప్రస్తుతం 1632.65 అడుగులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటినిల్వ 105.788 టీఎంసీలకు గాను ప్రస్తుతం నీటినిల్వ 104.383 టీఎంసీలుగా కొనసాగుతుంది.

సమసమాజ స్థాపనే పార్స్ లక్ష్యం

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల.శివభాగ్యారావు

పల్నాడు (ప్రజాపాలన ప్రతినిధి):సమసమాజ స్థాపనకు పార్స్ లక్ష్యమైన రాజ్యాధికార సాధనలో బహుజనులమందరం ఐకమత్యంతో ,చిత్త శుద్ధితో పనిచేయాల్సిన అవసరం వుందని అన్నారు పార్స్ జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల.శిభాగ్యారావు.పార్స్ స్టేట్ కో ఆర్డినేటర్ కటికల.రవికుమార్ గారి అధ్యక్షతన పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియ్యోజక వర్గం కమిటీల సమావేశంలో శివభాగ్యారావు గారు పాల్గొని ప్రసంగిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియ్యోజక వర్గ అధ్యక్షులు త్వరితగతిన కనీసం 7 కులాలకు తక్కువ కాకుండా కమిటీలు,అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసి,నియ్యోజకవర్గం లో కనీసం 5000 వేలకు తక్కువ కాకుండా సభ్యులను చేర్చాలని తెలిపారు.బహుజన రాజ్యాధికార సాధన విషయం లో అందరం వ్యక్తిగతంగా మానసిక పరిపక్వత కలిగి వుండాలని,నియ్యోజక వర్గంలో మన బలమేంటో (మిగతా 2లో..)

ఏపీలో అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అమరావతి : ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు మంత్రి బొత్స సత్యనారాయణ. ప్రభుత్వం ప్రకటించిన వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీ తోఫా వంటి బృహత్తర పథకాలు తీసుకొస్తే ఆక్రెడిట్ ప్రభుత్వానికి రాకూడదనే దురుద్దేశంలో ప్రతిపక్షాలు డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్న ఆయన.. గత ప్రభుత్వాల హాయంలో ఏం జరిగిందో ఎవరు ఏం చేశారో తమకూ తెలుసని చురకలంటించారు. పరువు తీస్తున్నాడని మండిపడ్డ దేవినేని ఉమ చంద్రబాబు ఆయన బ్యాచ్ కు కడుపుమంట తప్పితే మరోటి లేదన్నారు. అందుకే ప్రతిదాన్ని రాజకీయం చేస్తూ దుష్ప్రచారమేపనిగా ప్రజల్ని గందరగోలానికి గురిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం ఏ పథకం ప్రారంభించినా టీడీపీ నేతలు విషం చిమ్ముతున్నారన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కల్యాణ మస్తు పథకం తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

ఏషియా కప్ 2022విజేత శ్రీలంక..

ఆసియా కప్ 2022 విజేత గా శ్రీలంక నిలిచింది. పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో శ్రీలంక 23 పరుగుల తేడాతో ఘన విజయాన్ని అందుకుని.. ఆరోసారి ఆసియా కప్‌ని ముద్దాడింది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక టీమ్.. భానుక రాజపక్సె అజేయ అర్ధశతకం బాదడంతో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో తడబడిన పాకిస్థాన్ టీమ్ 147 పరుగులకే ఆలౌటైంది. 1984 నుంచి ఆసియా కప్ జరుగుతుండగా.. చివరిగా 2014లో శ్రీలంక టైటిల్ గెలిచింది. మ్యాచ్‌లో శ్రీలంక ఓపెనర్లు నిశాంఖ (8), మెండిస్ (0)తో పాటు దనుష్క గుణతిలక (1), దసున్ షనక (2) పాక్ బౌలర్ల దెబ్బకి సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్‌కి చేరిపోయారు. ఈ దశలో క్రీజులో నిలిచిన రాజపక్సె.. ధనంజయ డిసిల్వా (28), వానిందు హసరంగా (36)తో కలిసి శ్రీలంకకి మెరుగైన స్కోరుని అందించాడు. రాజపక్సె చివర్లో ఇచ్చిన రెండు క్యాచ్‌ల్ని షదాబ్ ఖాన్ నేలపాలు చేశాడు. దాంతో.. లాస్ట్ ఓవర్‌లో ఒక ఫోర్, సిక్స్ బాదిన రాజపక్సె 15 పరుగులు రాబట్టాడు. మ్యాచ్‌లో హసరంగాతో కలిసి 36 బంతుల్లోనే 58 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పిన రాజపక్సె.. చివర్లో కరుణరత్నెతో కలిసి 31 బంతుల్లోనే 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం గమనార్హం. పాకిస్థాన్ బౌలర్లలో హారిస్ రౌఫ్ మూడు వికెట్లు పడగొట్టగా.. నసీమ్ షా, షదాబ్ ఖాన్, ఇఫ్తికర్ అహ్మద్ తలో వికెట్ తీశారు.

సమసమాజ స్థాపనే పార్స్ లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి)
మనం చూపించిన రోజు మనమే పాలకుల మౌతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ నమ్మి.అప్పారావు,పార్స్ కోశాధికారి గురజాల. శ్రీనివాస రావు, పార్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నశ్రీ ,పార్స్ యన్.జి.ఒ.రాష్ట్ర కార్యదర్శి పిల్లి.రాజు,పార్స్ సత్తెనపల్లి నియ్యోజక వర్గం అధ్యక్షులు జి.వర ప్రసాద్ ,పార్స్ తాడికొండ నియోజక వర్గం అధ్యక్షులు జి.మరియమ్మ ,పార్స్ గుంటూరు తూర్పు నియ్యోజ కవర్గం అధ్యక్షులు కామరాజ్ ,పార్స్ ప్రత్తిపాడు నియ్యోజకవర్గం అధ్యక్షులు బండ్లమూడి. స్టాలిన్, లాంప్ సంస్థ డైరక్టర్ కొండపల్లి. సాల్మన్ పాల్ ,రమేష్ ,అచ్చంపేట మండలం ఉపాధ్యా య నాయకు లు గంధం గంగయ్య పాల్గొన్నారు.

సురా సాహిత్య సామాజిక సేవా పురస్కార ప్ర దానో త్సావ కార్య క్రమ దృశ్యాలు

ప్రముఖ చిత్రకారులు వడ్డాది పాపయ్య శత జయంతి ఉత్సవాల లో భాగంగా అన్నదానం

చీరాల, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : ప్రముఖ చిత్రకారులు వడ్డాది పాపయ్య శతజయంతి ఉత్సవాల సందర్భముగా, చీరాల లోని రాజా రవివర్మ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ వెల్ ఫేర్ అసోసియేషన్, చీరాల వారి ఆధ్వర్యంలో, శ్రీరామ్ త్రివిక్రమ్ వృద్ధ సేవాశ్రమములో, అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. తొలుత వడ్డాది పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ప్రముఖ చిత్రకారునిగా, ఆయన ప్రజా సంక్షేమం కోసం అందించిన సేవలను వక్తలు ప్రస్తావించారు. కార్యక్రమంలో చిత్రకారులు ఆరి ఆర్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు త్యాగరాజు, చీరాల అధ్యక్షులు పద్మారావు, సింధు ఆర్ట్స్ నాగేశ్వర రావు, సంధ్య ఆర్ట్స్ శ్రీను, మణీ యాడ్స్ శ్రీనివాస రావు, ప్రచార కార్యదర్శి కె.సురేష్ బాబు పాల్గొన్నారు. చీరాల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ప్రాణం ఉన్న మిషన్లు..

(మొదటిపేజీ తరువాయి)
శని, ఆదివారాల్లో వీరికి సెలవులుండేవి. కానీ ఇప్పుడా రెండ్రోజులు వీడియో కాన్ఫ రెన్స్‌లు నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఐటీ ఉద్యోగులంటే ఒకప్పుడు మేథావులుగా పరిగణించేవారు.కానీ ఇప్పుడు మరే ఉద్యోగాల్లేక ఈ రంగంలోకి వెళ్ళే పరిస్థితి కనిపిస్తోంది. ఐటీ ఉద్యోగికి పిల్లనివ్వడాన్ని ఒకప్పుడు హోదాగా పరిగణించేవారు. తమ పిల్లలు లేదా అల్లుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటూ గొప్పగా చెప్పుకునేవారు. పెళ్ళికూతుళ్ళు కూడా సాఫ్ట్‌వేర్ సంబంధాల కోసం ఎగబడేవారు. దేశంలోనే కాదు.. విదేశాల్లో స్థిరపడేందుకు కూడా పోటీలు పడేవారు. రాన్రాను ఈ పరిస్థితి మారుతోంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రోగగ్రస్తులవుతున్నారు. అనేక ఆరోగ్య సమస్యలకు లోనవు తున్నారు. వీరిలో అంధత్వపు శాతం కూడా అధికంగా ఉంది. గంటల తరబడి ఒకే చోట కదలకుండా కూర్చుంటున్న కారణంగా వీరిలో శుక్రకణాల సంఖ్య తగ్గుతున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

జిల్లా అసోసియేషన్‌కు మంచి పేరు తెచ్చేందుకు అంకిత భావంతో కృషి చేస్తా

నూతన చైర్మన్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎం.డి.డాక్టర్. తాడివలస దేవరాజు

చీరాల, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : జిల్లా అసోసియేషన్కు మంచి పేరు తెచ్చేందుకు, అంకిత భావంతో కృషి చేస్తానని, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నూతన చైర్మన్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎం.డి.డాక్టర్. తాడి వలస దేవరాజు అన్నారు. పేరాల శ్రీ సర్వమిత్ర వ్యాయామ సంఘం ఆవరణలో బాపట్ల జిల్లా నూతన పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎంపిక జరిగింది. బాపట్ల జిల్లా పవర్ లిఫ్టింగ్ నూతన కమిటీ గా చైర్మన్ డాక్టర్ తాడివలస దేవరాజు, వైస్ చైర్మన్ పి.కుమారి నందా, ప్రెసిడెంట్ టి.స.ర్ చంద్ర శేఖర్ రెడ్డి,సెక్ర టరీ అన్నదాత యజ్ఞ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఠాగూర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ అబెస్వర రెడ్డి, ట్రెజరర్ జి.రాజశేఖర్, ఎస్.నాగేశ్వరరావులు ఎంపిక అయ్యా రు.ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ప్రభాకరరావు మాట్లాడుతూ,నేషనల్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ కి బాపట్ల జిల్లా నుండి మంచి పవర్ లిఫ్టర్స్ ను తయారు చేయాలని, నూతనకమిటీ కి, పిలుపునిచ్చారు. సర్వమిత్ర వ్యాయామశాల అధిపతి, రిటైర్డ్ డి.ఎస్. డి.ఓ. గుద్దంటి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ, ఎంతోమంది నేషనల్ మరియు ఇంటర్నేష నల్ క్రీడాకారులను తయారు చేసినటువంటి ఘనత చీరాలకు ఉందని తెలిపారు. జిల్లా చైర్మన్ గా ఎన్నికైన తాడివలస దేవరాజు మాట్లాడుతూ, నూతన బాపట్ల జిల్లాలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ తరఫున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. జిల్లా అసోసియేషన్ సభ్యులం దరితో కలిసి, జిల్లా అసోసియేషన్ కు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి మరియు సెక్రటరీ అన్నదాత యజ్ఞప్రసాద్ లు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగుకు, మంచి క్రీడాకారులను బాపట్ల జిల్లా నుండి పంపి, మెడల్స్ సాధించే విధంగా ప్రోత్సహిస్తా మన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా, క్రీడాకారులను తీర్చిది ద్దిన,సర్వమిత్ర వ్యాయామ శాల అధినేత, రిటైర్డ్ డి. ఎస్. డి. ఓ. జి. శ్రీనివాస ప్రసాద్ ను, అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్వమిత్ర వ్యాయామశాల అధిపతి గుద్దంటి శ్రీనివాస్ ప్రసాద్, పవర్ లిఫ్టింగ్ స్టేట్ ప్రెసిడెంట్ మద్ది ప్రభాకర రావు, సౌత్ జోన్ సెక్రటరీ సకల కోటే శ్వరరావు, ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ వై.రమేష్, ప్రకాశం జిల్లా సెక్రెటరీ భక్త ధృవుడు, పున్నారావు, అభి, గురుమూర్తి, శేఖర్, శ్రీనివాస్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆకురాతి రంగనాయ కులు జయంతి వేడుకలు

చీరాల, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : స్వాతంత్ర్య సమరయోధులు, అఖిల భారత పద్మశాలీయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆకురాతి రంగనాయకులు స్వామి 141వ జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, పలువురు రాజకీయ, ఆయా రంగాల ప్రముఖులు, వక్తలు పేర్కొన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం లో ఆకురాతి రంగనాయకులు జయంతి వేడుకలను,అత్యంత ఘనంగా నిర్వహించారు. రాజకీయాల కతీతంగా, ఆయా రంగాల ప్రముఖులు సమిష్టిగా రంగనాయకులు జయంతి వేడుకలను నిర్వహించడం విశేషం. ఈ సందర్భం గా పలువురు మాట్లాడుతూ, ఆయన ఏ స్వార్థం లేని ప్రముఖ వ్యక్తి అని, విభిన్న కోణాలు ఉన్న మహానుభావులని, ఈపూరుపాలెం గ్రామాన్ని వాస్తుపరంగా అభివృద్ధి చేసిన ఘనత ఆయనదని పేర్కొన్నారు.అంతేకాక గ్రామంలో మార్కెట్ కోసం, ఆయన సొంత స్థలం విరాళంగా ఇచ్చిన వ్యక్తి,అదేవిధంగా ఆయా పేద వర్గాల ప్రజలకు, ఏడు ఎకరాలు ఉదారంగా ఇచ్చిన మహానుభావులు అని వక్తలు ప్రశంసించారు. నాలుగు దశాబ్దాలు ఆయన ఈపూరు పాలెం గ్రామానికి సర్పంచ్ గా ఉండి,పంచాయతీ అభివృద్ధి కి విశేష కృషి తెలిపారు.రగడ కోటయ్యగా పేరుగాం చిన ప్రగడ కోటయ్య, ఆకురాతి రంగనాయకులు స్వామి కి ప్రియశిష్యులని తెలిపారు. ఈపురుపాలెం గ్రామంలోని,ఆకురాతి రంగనాయకులు స్వామి విగ్రహానికి, పద్మశాలీయ బహుత్తమ సంఘం నాయకులు, క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఎం ఎల్ సి.,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళాధ్యక్షురాలు పోతుల సునీత,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృత పాణి,చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,దామర్ల శ్రీకృష్ణ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంటి శ్రీనివాసరావు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, మాజీ జెడ్పిటీసీ గుద్దంటి చంద్రమౌళి, వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పద్మశాలీయ సంఘ అధ్యక్ష కార్యదర్సులు, చీరాల జెడ్పిటీసీ ఆకురాతి పద్మిని తదితరులు,రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల, ఆయా రంగాల ప్రముఖులు హాజరు కావడం విశేషం.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గురజాల శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించిన స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు

గుంటూరు (ప్రజాపాలన ప్రతినిధి):జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గురజాల శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించారు స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు.పొన్నూరు లోని స్నేహ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డాక్టర్. కటికల శివ భాగ్య రావు, అతిథులుగా బాపట్ల స్నేహ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డా. కాగిత వరప్రసాద్, కె.వి.ఆర్.జి. శర్మ, మోపర్తి జాన్, మేళం కృపానందం, పెదపూడి సుధాకర్, అమీరి శెట్టి రమాదేవి, స్నేహ గ్రూప్ సిబ్బంది తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కృష్ణంరాజు మృతి పట్ల ప్రముఖుల సంతాపం

(మొదటిపేజీ తరువాయి)
ఈ సందర్భంగా కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. నటుడిగా, రాజకీయ నేతగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని జగన్ పేర్కొన్నారు. విలక్షణ నటనతో కృష్ణంరాజు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని, నటుడిగానే కాకుండా కేంద్రమంత్రిగానూ సేవలందించారని ఆయన మరణం తీరని లోటని చంద్రబాబు అన్నారు. నటుడిగా, రాజకీయ నేతగా ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారని అచ్చెన్నా యుడు అన్నారు. కృష్ణంరాజు మృతితో తెలుగు సినీ పరిశ్రమ పెద్ద దిక్కు కోల్పోయిందని అన్నారు.

ఏలూరి ట్రస్ట్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పర్చూరు, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రిగ్రూప్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 6 గంటల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఈ వైద్య శిబిరానికి తరలివచ్చారు. క్యాంప్ హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, షామియానాలు కుర్చీలు వేశారు. పురుషులకు మహిళలకు వేరువేరుగా ఓపి సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రత్యేక కౌంటర్ల ద్వారా పేర్ల నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి ప్రత్యేక వైద్యం బంధం వైద్య శిబిరానికి హాజరైన వారికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి బీపీ షుగర్ బ్లడ్ టెస్ట్ నిర్వహించారు. వైద్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు పర్యవేక్షణలో నిర్వహించారు.మొత్తం 1100మంది హాజరుకాగా 500 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని వైద్యులు సూచించారు.12 ,14, 16 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా ప్రణాళికలు చేశారు. వారిని ప్రత్యేక బస్సుల్లో తరలించి కంటిశస్త్ర చికిత్సలు చేసేందుకు ఏర్పాటు చేశారు. కంటి వైద్య శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు వీరగంధం ఆంజనేయులు, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలేరు రామకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన దేవతోటి సుందర్రావు,ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు బేతపూడి సురేష్, పార్టీ సీనియర్‌నాయకులు కామేపల్లి హరిబాబు, పెంటాల శ్రీనివాస రావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దేవతోటి నాగరాజు,సందు శ్రీనివాసరావు, నరహరి శ్రీనివాసరావు, రాజా, గ్యాస్ శ్రీనివాసరావు, సాంబయ్య, రవిచంద్ర, రాజేష్, చల్ల జీవన్, వాసు జీవన్ తదితరులు పాల్గొన్నారు

ఎంఈఓ కిరణ్ బాబు కి ఘన సన్మానం

అమలాపురం (ప్రజా పాలన) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బెస్ట్ ఎంఈఓ అవార్డు గ్రహీత కె. కిరణ్ బాబు దంపతులకు ఆదివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ఎంబీసీ కన్వీనర్ పెండ్రరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించిచారు.ఈ కార్యక్రమంలో కుంచె నాగేశ్వరరావు,జిత్తుకు చిన్న,వాడపల్లి రాముడు ,వాడపల్లి కృష్ణుడు,పెండ్ర దానయ్య,సంఘ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

నాణ్యమైన విధ్యే భావితరాలకు మనం ఇచ్చే ఆస్థి

ముప్పాళ్ళ-ప్రజాపాలన ప్రతినిధి: పారదర్శకమైన సంస్కరణతో విద్యారంగాన్ని ప్రభావంతంగా తీర్చిదిద్దామని, భావితరాలకు నాణ్యమైన విధ్యే మనమిచ్చే ఆస్థి అని రాష్ట్ర జల వనరులశాఖా మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మాదల గ్రామంలో నాడు-నేడు రెండో విడతలో రూ.2.16 కోట్ల సర్వశిక్షా అభియాన్ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అంబటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. నాడు-నేడు కార్యక్రమం తో పాఠశాలలు సమూలంగా మార్పు చెందాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం బోధన అందే లా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను, వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గోళ్ళపాడులో గోడౌన్ నిర్మాణానికి భూమిపూజ

మండలంలోని గోళ్ళపాడు ,గ్రామంలో నాబార్డ్ నిధులు రూ. 32 లక్షలతో మంజూరైన రైతు సహకార సంఘం గోడౌన్ నిర్మాణానికి రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబుశంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బికే లకు అనుసంధానంగా రాష్ట్ర ప్రభుత్వం గోడౌన్లను నిర్మిస్తోందన్నారు. వ్యవసాయానికి చేయూతనిచ్చేందుకు, రైతుల పరపతి పెంచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి పనిచేస్తుందని వివరించారు.ఆయా కార్యక్రమాల్లోసర్పంచ్ గోపు అప్పమ్మ ,మండల నాయకులు ఎంజీఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, రెండెడ్దుల వెంకటేశ్వర రెడ్డి, ముప్పాళ్ల సొసైటీ అధ్యక్షులు సాయి రెడ్డి , ఎంపీడీవో రూపవతి, తహశీల్దార్ భవాని శంకర్, యలవర్తి పాటి సైదా, కానాల పుల్లారెడ్డి,ఎస్ ఎస్ ఏ ఏఈ టి.అనూష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ ,స్థానిక నాయకులు , రైతులు తదితరులు ఉన్నారు.

కోట నేమాలి పూరి యస్ కాలనీ రహదారి అస్తవ్యస్తం..

రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలం కోట నేమాలి పూరి గ్రామం లోని ఎన్ సి కాలనీ లోని ప్రధాన రహదారి పరిస్థితి అస్తవ్యస్తం గా తయారయింది. వర్షం పడితే మొత్తము బురదః ప్రవాహం తో దూరవనన వేదజల్లుతుంది. చిన్నారులు మహిళలు ఆ రహదారి లో వెళ్లి బురదలో కింద పడిపోయిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ఎన్ని సార్లు ప్రభుత్వ అధికార్లకు ప్రజా ప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోయారు. కొండమోడు కోటనేమాలి పూరి రోడ్డు పరిస్థితి కూడా ఎర్ర మట్టి చిప్స్ పోసి ఆగం చేశారు. ఇప్పటి కైనా సదరు అధికార్లు కోటనేమాలి పూరి లోని రహదారి పరిస్థితి అర్థం చేసుకొని గ్రావెల్ అయ్యో ఎర్ర మట్టి కాకుండా ప్రజలు నడిచే గ్రావెల్ తోలించాలని లేదా సిసి రోడ్డు నిర్మాణం అయిన చెప్పటాలి అని కాలనీ వాసులు కోరుతున్నారు.

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్‌ను పరామర్శించిన జడ్ పి టి సి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు

అయినవిల్లి :సెప్టెంబర్ 11ప్రజాపాలన ప్రతినిధి :హైదరాబాద్ లోని ఎల్లారెడ్డి గూడ, ప్రకాష్ నగర్ ఆయన స్వగ్రామం నందు ఏపీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి .గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండల జడ్పిటిసి సభ్యులు గన్నవరవు శ్రీనివాసరావు పరామర్శించారు. మంత్రి విశ్వరూప్ గత పది రోజుల నుంచి అనారోగ్య కారణంగా హైదరాబాద్ సిటీ న్యూరో హాస్పిటల్ నందు వైద్యం పొంది. తన నివాసం అయిన హైదరాబాద్ స్వగృహం నందు శ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సంగతి తెలిసిన విషయమే. అయితే ఆయనను ఈ రోజు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలోఅయినవిల్లి మండల వైయస్సార్ పార్టీ నాయకులతో కలిసి మండల జడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ మంత్రి విశ్వరూప్ ను కలుసుకుని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ స్పందిస్తూ ...అమలాపురం నుంచి హైదరాబాద్ కు నా మీద అభిమానంతో ఇంత దూరం వచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను.. అంటూ..నేను త్వరలోనే అమలాపురం నియోజకవర్గం లో జరుగుతున్న ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటానని. దయచేసి డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇంత దూరం రావొద్దని ఆయన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, మడుపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పినిపే బుజ్జి, నేదునూరు పెద్దపాలెం మాజీ ఎంపిటిసి వాసంశెట్టి తాతాజీ, శంకరాయి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ మట్టపర్తి రామకృష్ణ, కమిటి వెంకటేశ్వరరావు, మెడిశెట్టి తాతాజీ, గుర్రాల చిట్టిబాబు. మేడిద సత్తి బాబు మరియు మండల సర్పంచులు, ఎంపీటీసీలు , పాల్గొన్నారు.

పేదల కడుపు నింపటమే అన్న క్యాంటీన్ లక్ష్యం: డాక్టర్ కోడెల శివరాం

సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో సత్తెనపల్లి యన్,టి,ఆర్ భవన్ వద్ద డాక్టర్ కోడెల శివరాం గారు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 7 వ రోజు కూడా కొనసాగించారుఅన్న యన్,టి,ఆర్ ఆశయసాధన కోసం, నారా చంద్రబాబు నాయుడు గారి సంకల్పం కోసం ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తో వరుసగా 7 వ రోజు అన్న క్యాంటీన్ లో కోడెల శివరాం గారు ఉచితభోజనాలు వేర్పాటు చేశారు బోజనాలు చేసిన ప్రజలందరూ తమ ఆనందాన్ని, హర్షన్ని వ్యక్తం చేసి ఉచితంగా రుచిగా, శుచిగా పేదల ఆకలి తీరుస్తున్న కోడెల శివరాం గారు చల్లగా ఉండాలని ఆశీర్వదిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ పెద కరిముల్లా, షేక్ మస్తాన్ వలి, ముప్పాళ్ళ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, ఆతుకూరి నాగేశ్వరరావు, రాంబో బుడే, యర్రా వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వరరావు, కొల్లు రామ మల్లేశ్వరరావు, రావిపాటి సాంబయ్య, తోరటి వెంకట్రావు, శివరామ కృష్ణయ్య, రాయుడి శ్రీనివాస్, షేక్ మాదల ఖాసీం, షేక్ చిన అబ్దుల్లా, బండారు నాగరాజు, షేక్ మీరా హుసేన్, గాలి ఆంజనేయులు, సయ్యద్ కిరోసిన్ సైదా, కమలాకర్, గణపవరం కోటి, రావిపాటి నాగేశ్వరరావు, చేరుకూరి సాంబయ్య, షేక్ మస్తాన్, నుర్బాష బాబు, షేక్ మౌలాలి, పడవల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయంప్రారంభించిన పట్టణ సీఐ శోభన్ బాబు..

సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: విశాలాంధ్రపుస్తకాలయమును. సత్తెనపల్లి సత్తెనపల్లి పట్టణ సిఐ శోభన్ బాబు ఆదివారం ఉదయం తాలూకా సెంటర్లోని విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ ఇటువంటి పుస్తక ప్రదర్శనలు ఇప్పటికి నిర్వహిస్తున్నందుకు విశాలాంధ్ర వారిని అభినందిస్తున్నామన్నారు మనోవికాసానికి విజ్ఞానానికి పుస్తకాలు పునాదులు వేస్తాయని అంతేకాకుండా ఇందులో అన్ని రకాల పుస్తకాలు పిల్లల నుంచి పెద్దల వరకు అవసరమయ్యే ఉపయోగపడే పుస్తకాలు లభిస్తాయి అన్నారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారురి లింగారెడ్డి సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఇర్మియా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్, వేణుగోపాల్ ఏఐటీయూసీ సత్తనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ,జన విజ్ఞాన వేదిక అధ్యక్ష కార్యదర్శులు ఎం ఏడుకొండలు, యు విద్యాసాగర్ రెడ్డి, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల హనుమంతరావు ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఎస్.ఎం. సుభాని స్థానిక న్యాయవాదులు ఆర్ నరసింహ రావు. గుజ్జర్లపూడి సురేష్. స్థానిక జర్నలిస్టు పూర్ణచంద్రరావు. కంబాల ఆనంద్. విశాలాంధ్ర బుక్ హౌస్. ఇన్చార్జి. ఆర్. పీటర్. సిబ్బంది. శ్రీకాంత్. పుస్తక ప్రియులు. అన్నపూర్ణ స్టూడియో వెంకట్రావు. తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంరాజుకు మాధవనాయుడు ఘన నివాళులు

నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ సినీ నటుడు, మాజీ కేంద్రమంత్రి ఉప్పలపాటి కృష్ణంరాజు ఆదివారం ఉదయం స్వర్గస్తులైన కారణంగా ఆయన శిష్యుడు నరసాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవనాయుడు హైదరాబాదులోని కృష్ణంరాజు నివాసంలో ఆయన భౌతిక కాయానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండారు మాధవనాయుడు మాట్లాడుతూ తన మార్గదర్శకులు, రాజకీయ గురువు కృష్ణంరాజు మనమధ్య లేరు అన్న విషయం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. నీతి, నిజాయితీలకు మారుపేరు కృష్ణంరాజు అని ప్రజల హృదయాల్లో అటు సినీ రంగంలో ఇటు రాజకీయాలలో నిజాయితీ గల నాయకుడిగా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. కేంద్రమంత్రిగా మన ప్రాంత అభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేసారని ఆయన సన్నిహిత్యంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని మాధవనాయుడు తెలిపారు. కృష్ణంరాజులేని లోటు తీర్చలేనిదని ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తుల నూతన భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల నూతనభవనాన్ని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పా దయాత్ర లో ఇచ్చిన మాటకు కట్టుబడి సుమారు 52 000 మంది ఆర్ టి సి ఉద్యోగుల ను రెగ్యులర్ చేసా రని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నష్టాలలో ఉన్న ఆర్ టి సి ని లాభాల బాటలోకి తీసుకుని వచ్చారు అని, అలాగే రిటైర్మెంట్ అయిన తరువాత సరదాగా కాసే పు కూర్చుని వారి భాదలను వారి యొక్క ఇబ్బందు లు గురించి చర్చించుకోవడానికి ఒక్క భవనం నిర్మా ణం ఉండాలని వారికి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ భవనం లో వారికి వారి అసోసియేషన్ మీటింగ్ లు పెట్టుకుని వారి సమస్యలు మీద చర్చించుకునే ఆ వకాశం ఉంటుందని, అలాగే ప్రభుత్వం ఇప్పటికే ఆర్ టి సి ఉద్యోగుల కు పెరిగిన ప్రభుత్వ జీతాలు అంది స్తున్నామని అలాగే రిటైర్డ్ ఎంప్లాయిస్ రావాల్సిన పి ఆర్ సి వంటి అనేక అంశాలపై ప్రభుత్వం ఆలోచన చే స్తుందని తప్పకుండా మా వంతుగా మేము కూడా ప్ర భుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి ఖచ్చితంగా మీకు రావా ల్సిన అన్ని బెనిఫిట్ లు అందెలా కృషి చేస్తానని తెలి పారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఆర్ ఆంజనేయులు,జిల్లా అధ్యక్షుడు జిఆర్ కె గురు ప్రసాద్,జిల్లా కార్యదర్శి నెరును నీతారామయ్య,డిపో మెనే జర్ ప్రసాద్,కార్యాలయ నిర్వాహణ కమిటీ సభ్యులు ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

కృష్ణాయూనివర్సిటీపరీక్షఫీజులుతగ్గించాలి: ఎస్ఎఫ్ఐ

నందిగామ సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి :కృష్ణా యూనివర్సిటీ పరిధిలో అన్ని కళాశాలల్లో పరీక్ష ఫీ జులు గతంలో కంటే భారీగా పెంచేశారు ఈ పెంచిన ఫీజులు పేద విద్యార్థులకు భారం అవుతుందని పెం చిన ఫీజులు తక్షణమే తగ్గించి విద్యార్థులను ఆదుకో వాలని ఎస్ ఎఫ్ ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్ మాట్లాడుతూ పెంచిన ఫీజులు యూనివర్సిటీ విద్యార్థులపై పెనుభారం పడింది. పరీక్ష ఫీజులను ఆయా సెమిస్టర్లవారీగా అమాంతం పెంచేశారు. సప్లి మెంటరీ పరీక్షల ఫీజులనూ పెంచారు. జవాబుపత్రాల పరీక్షల ఫీజుల పెంపు కూడా జరిగింది. గతంలో ఒక్కో సెమిస్టర్కు పరీక్ష ఫీజు రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.750కు పెంచారు. సప్లిమెంటరీ ద్వారా పరీక్ష రా యాల్సి వస్తే ఒక్కో సబ్జెక్టుకు రూ.200 ఫీజు చెల్లించా ల్సి ఉండగా. ప్రస్తుతం రూ.250 చేశారు.రెండు సబ్జెక్టులకు రూ.270గా ఉన్న ఫీజును రూ.500కు,మూడు సబ్జెక్టులకు రూ.380గా ఉన్న ఫీజును రూ.750కు పెం చారు. ప్రాక్టికల్ పరీక్షకు రూ.30గా ఉన్న ఫీజును రూ. 130కు,పెంచారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధి కారు లు స్పందించి విద్యార్థులపై ఫీజు భారాన్ని తగ్గించాల ని విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

Our Voice
https://youtube.com/c/MasterkeyTvNews
అంబేడ్కర్ TV
(మాస్టర్ కీ టీవీ)
(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
ambedkartvchannel2018@gmail.com
Our Right

డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆశయ మిషన్ లో భాగస్వామ్యులు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే , డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటి, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ ం ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబెడ్కర్ టీవీ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే ?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సి ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే , అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని , శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో భాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కింటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు,IRS-vrs Chairman
డా. గూడూరు సీతా మహాలక్ష్మి AP State Incharge (PARS)
డా. జె.బి.రాజు,IIS-vrs Managing Director

హైదరాబాద్ : CH.విజయ్ - 7660027682
వైజాగ్ : అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1 : నమ్ము అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబేద్కర్-9652364840
-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
పాస్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.దేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 12, సెప్టెంబరు 2022

దారులు మూసుకున్నప్పుడు, తెరచుకున్న కొత్త కిటికీ!

ఎంత మొహం వాచి ఉన్నారంటే, ఎంతగా ఆవురావురుమంటున్నారంటే, పగటి కలకు కూడా పరవశించిపోతున్నారు. చిన్నగాలి తరగ వీయగానే ప్రభంజనాలను ఊహించుకుంటున్నారు. గాలిమేడలు, స్వర్గానికి నిచ్చెనలు, చిటెకెల పందిళ్లు, ఆశల సరంజామా అంతా సిద్ధమయిపోతోంది! ఒక్క ఫిరాయింపుతో, దశ తిరిగిపోయినంత తబ్బిబ్బు కలుగుతోంది!! వారిదేమీ తప్పు లేదు, అంతటి ఉక్కపోతలో, అంతటి అంధకారంలో, అంతటి దాహంలో ఉన్నారు మరి! కుక్కతోకో గడ్డిపోచో తెలియదు కానీ, వరద గోదావరిని ఎదురీదగలమని ఉత్సాహపడుతున్నారు!దేవెగౌడ భళిభళి, శరద్ పవార్ జయహో, స్టాలిన్ ఓహో, మహబూబా ముఫ్తీ ఆహా.. ఇట్లా ఒక్కొక్కరు నితీశ్ కుమార్‌కు జేజేలు పలుకుతున్నారు. మూడోసారి కూడా మోదీ ఖాయం అనుకుంటున్న అంచనాలు బద్దలయ్యాయని విశ్లేషకులు ఢంకా బజాయిస్తున్నారు, లెక్కలు వేసి మరీ, బిజెపికి గండం తప్పదని జోస్యం చెబుతున్నారు. ఇంతకూ, ఇది కలకలమేనా, సంచలనం మాత్రమేనా?నితీశ్ కుమార్ ఆరితేరిన ద్రోహి అని బిహార్ బిజెపి వ్యాఖ్యానించింది. ద్రోహం అవునో కాదో కానీ, అటు నుంచి ఇటుకు, ఇటు నుంచి అటుకు దూకడంలో ఆయన ఆరితేరినవాడే. రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఆడుతూ వస్తున్న రాజకీయ క్రీడలో ఫిరాయింపు ఒక ముఖ్యమైన నైపుణ్యం. అది పార్టీలు మార్చే రకం ఫిరాయింపు కాదు. తన పార్టీ చేసే స్నేహాలను ఆయన మారుస్తూ ఉంటాడు. బిజెపితో స్నేహం చేయడానికి ఆయనకు అభ్యంతరం లేదు. సమతాపార్టీ కాలం నుంచి జార్జి ఫెర్నాండెజ్ వేసిన తోవ అది. రామ్‌మనోహర్ లోహియా కుదురు నుంచి ప్రయాణిస్తూ వచ్చిన సోషలిస్టులు, బిజెపితో స్నేహం చేసే సోషలిస్టులు, చేయని సోషలిస్టులుగా చీలిపోయారు. నితీశ్ కుమార్ రెండు రకాలుగానూ ఉండగలరు. ఒకప్పుడు ఆయనకు బిజెపి మీద కోపం రావడానికి కారణం, నరేంద్రమోదీని తమ ప్రధాని అభ్యర్థిగా ఆ పార్టీ ఎంపిక చేయడం. తనను తాను ప్రధాని అభ్యర్థిగా పరిగణించుకోవడం అందుకు ఒక నేపథ్యం. మరొకటి, మోదీ పేరు గుజరాత్ హింసతో ముడిపడి ఉండడం. కొంతకాలానికి, మోదీని క్షమించి, తిరిగి బిజెపితో జట్టు కట్టారు. మోదీ మీద కోపం వచ్చినప్పుడల్లా, తన పూర్వ సహచరుడు లాలూ ప్రసాద్ రాష్ట్రీయ జనతాదళ్‌కు స్నేహహస్తం చాస్తారు. ఇప్పుడు కూడా నితీశ్ కుమార్ చూపుతున్నది బిజెపిపై కోపం మాత్రమేనా? అంతకు మించిన గంభీరమైన పరమార్థం ఇందులో ఉన్నదా?రాజకీయ నైతికత గురించి నితీశ్ కుమార్‌కు పెద్ద పేరు ప్రఖ్యాతులు లేకపోవచ్చును కానీ, మంచి పరిపాలకుడు అని పేరుతెచ్చుకున్న 'కొత్తతరం' ముఖ్యమంత్రులలో ఆయన ఒకరు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవి పరిపాలనలతో పోల్చినప్పుడు నితీశ్ మరింత ప్రస్ఫుటంగా మెరుగుగా కనిపించేవారు. బిహార్‌లో ఉండిన అరాచక సామాజిక స్థితిగతులలో కొంత మార్పు రావడానికి నితీశ్ పాలన కూడా కారణం. బిజెపితో చెలిమిచేసి, అధికారాన్ని పంచుకున్నాడు కానీ, బిజెపి భావజాలం సామాజిక రంగంలో తీవ్రప్రభావం వేయకుండా నియంత్రించగలిగాడు. ఉత్తరప్రదేశ్‌కు, బిహార్‌కు ఉన్న తేడాను అనేక అంశాలలో చూడవచ్చు. అట్లాగే, తనకు ఉన్న ముస్లిమ్ ఓట్ల మద్దతును కూడా ఎంతో కొంత నిలుపుకోగలిగాడు. భారతీయ జనతాపార్టీకి రాష్ట్రంలోను, జాతీయస్థాయిలోను భాగస్వామిగా ఉండడం ద్వారా, ఆ పార్టీ తీసుకున్న విధాననిర్ణయాలలో భాగస్వామి కాలేదా అంటే, అందుకు బాధ్యత వహించవలసిందే, కానీ, ఎంతో కొంత ఎడం పాటించిన సంగతిని కూడా గుర్తించాలి. అంతేకాదు, అవకాశవాదంగా పరిగణించే ఆచరణాత్మక నిర్ణయాలు తీసుకునే నాయకుడిగా, నితీశ్ వ్యూహకర్త కూడా. బిజెపి ప్రస్తుత అగ్రనేతల ద్వయం ఎట్లా ఆలోచిస్తుందో, ఎటువంటి అడుగులు వేస్తుందో తెలిసినవాడు. నితీశ్ కుమార్ బిజెపిని తన భాగస్వామ్యం నుంచి తప్పించిన నిర్ణయం, మహారాష్ట్ర పరిణామాల తరువాత, హైదరాబాద్ జాతీయ కార్యవర్గ సమావేశాల తరువాత తీసుకున్నదని గమనించాలి. దూకుడుగా కనిపించిన నితీశ్ నిర్ణయం వెనుక ఆత్మరక్షణ ప్రయోజనం కూడా ఉండవచ్చు. జరిగిన పరిణామాలలో నితీశ్ 'మిత్రద్రోహాన్ని' మాత్రమే చూడడం న్యాయం కాదనిపిస్తుంది. పులి పిల్లలను తిన్నట్టు, స్నేహితులనే కబళించే పనిలో బిజెపి ఆరితేరుతున్నది. పేరుకు ఎన్‌డిఎయే కానీ, అందులో ఇతరపక్షాలేవీ లేని స్థితిని చూస్తున్నాము. బిజెపితో చెలిమి చేసిన అకాలీదళ్ అణగారిపోయింది. మహారాష్ట్ర పరిణామాలు తెలిసినవే. తన ఓటర్ పునాదిని లక్ష్యంగా పెట్టుకుని బిజెపి విస్తరిస్తున్నదని గమనించిన శివసేన, పొత్తును కాదని కాంగ్రెస్, ఎన్‌సిపిలతో కలసి కూటమి కట్టింది. అదునుచూసి శివసేనను చీల్చి బిజెపి దెబ్బతీసింది. దగ్గరగా మెలగిన అన్నాడిఎంకెతో కూడా ప్రమాదకరమైన వ్యూహాన్నే అమలుజరిపింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుంటే, ఆరితేరిన ద్రోహం మిత్రపక్షాలకు ఎవరు చేస్తున్నట్టు, అని నితీశ్ పక్షం ప్రశ్నిస్తోంది. తన పార్టీకి చెందిన మాజీ కేంద్రమంత్రిని పావుగా చేసుకుని బిజెపి వ్యూహరచన చేస్తున్నదని భయపడి నితీశ్ ఇదంతా చేశాడని అంటున్నారు కానీ, వాస్తవానికి ఆయన గుర్తించిన ప్రమాదం అంతకు మించినది. బిహార్‌లో జనాకర్షక సమర్థ పాలకుడిగా సుపరిచితమైన నితీశ్ పేరు స్థానంలో నరేంద్రమోదీ పేరు స్థిరపడుతున్నది. ఆ దిశగా బిహార్ బిజెపి శ్రేణులు, సామాజిక మాధ్యమ కార్యకర్తలు పనిచేస్తున్నారు. దానికి అడ్డుకట్ట వేయకపోతే, తన మనుగడకే ముప్పు అని నితీశ్ గుర్తించారు. 2014లో అంటే ఎట్లాగో గెలిచావు, ఇప్పుడు 2024 అంత సులువు కాదు అంటున్నాడు నితీశ్, మోదీని ఉద్దేశించి. కొంచెం పెద్ద మాటే. నితీశ్ ప్రస్తుత చర్య కేవలం బిహార్ రాష్ట్రానికే పరిమితమైన వ్యూహంతో చేసిందా, లేక జాతీయ ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని చేసిందా అన్న చర్చకు ఆ వ్యాఖ్య మరింత ఇంధనం సమకూర్చింది. అనాథ వలె మారిపోయిన ప్రతిపక్ష రాజకీయ వేదిక ఒక్కసారిగా అప్రమత్తమై, కొత్త దేవుడు వచ్చాడన్న ఉద్వేగానికి లోనయింది. నిజానికి, నితీశ్ బిజెపి నుంచి ఎడం కాగానే, దానికి సుదూర పర్యవసానాలను ఊహించడం అత్యుత్సాహమే కావచ్చు. అమితంగా స్పందిస్తున్న పక్షాలన్నీ పరిహాసానికి పాత్రమే కావచ్చు. అట్లాగని, నితీశ్ 'రాకడ' ప్రతిపక్ష రాజకీయం మీద తక్షణ ప్రభావం వేయదనీ కాదు. ఒక రాజకీయ వ్యాఖ్యాత చెప్పినట్టు, నితీశ్ చేసింది 2024ను తిరిగి అందుబాటులోకి తేవడమే. కొత్త అవకాశాలకు ఆస్కారం ఇవ్వడం మాత్రమే. గత రెండు నెలలుగా, భారతీయ జనతాపార్టీ సాధించిన రాజకీయ విజయాలు ఆ పార్టీకి ఇక తిరుగులేదన్న అభిప్రాయ వాతావరణాన్ని సృష్టించాయి. అది ప్రతిపక్షాన్ని, ముఖ్యంగా కాంగ్రెస్‌ను మరింతగా నీరసపరచింది. 2024 గురించి ఇక ఆలోచించవలసిందేమీ లేదన్న నిర్ధారణలకు కారణమయింది. కానీ, నితీశ్ ఆ నిర్ధారణ నిజం కానక్కరలేదన్న సూచన అందించారు. ఆ మేరకు, ప్రస్తుత పరిణామాలకు అదనపు విలువ ఉన్నది. ఒక మార్గం మూసుకుపోతే, దేవుడు మరో తోవ తెరుస్తాడు అని నమ్మేవాళ్లుంటారు. అన్ని దారులూ మూసుకుపోయినప్పు డు బిహార్ ద్వారం తెరుచుకున్నదని కొందరికి సంబరంగా ఉన్నది. ఇక రేపటి నుంచి మహా గట్ బంధన్‌ను దేశమంతటా విస్తరించాలని ప్రయత్నాలు మొదలవుతాయి. నంగినంగిగా మారినవారికి, భయంతో కుంగినవారికి కొత్త ధైర్యాలు వస్తాయి. తన భీషణ ప్రతిజ్ఞలకు, తీవ్ర విమర్శలకు రాని స్పందన నితీశ్ ఫిరాయింపునకు ఎందుకు వచ్చిందో తెలియక కెసిఆర్ తలపట్టుకుంటారు. మోదీతో కొత్త స్నేహం ఆశిస్తున్న చంద్రబాబు, తన టైమింగ్ కరెక్టేనా అని పునరాలోచనలో పడతారు. నితీశ్ ఢిల్లీకి వెడితే తానే ముఖ్యమంత్రి కదా అని తేజస్వి యాదవ్ కలగంటారు.

ప్రజలకు దక్కని అసలైన న్యాయం!



దేశప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి. రమణ పదవీ విరమణ, ఆ స్థానంలో యు.యు. లలిత్ పదవీ స్వీకారం చేసిన నేపథ్యంలో, సి.జేల ప్రమేయంతో న్యాయ వ్యవస్థ నిమ్నోన్నతాల గురించి ఒకసారి సమీక్షించుకోవాలి. ఇప్పటివరకూ ప్రధాన న్యాయ మూర్తులుగా పనిచేసిన 48 మందిలో రకరకాల వ్యక్తిత్వాలు వున్నవారు న్నారు. సర్వ స్వతంత్రులై వ్యవహరించిన వారు, కేంద్రం అడుగుజాడల్లో నడిచినవారు, క్రియారహితంగా పనిచేసినవారు, చేసిన దానికన్నా ఎక్కువ ప్రచారం జరిగినవారు ఇలా రకరకాలు.దేశ వ్యాపితంగా 224 మంది న్యాయమూర్తుల్ని వివిధ హైకోర్టులకు నియమింపజేయటం, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్ని పూర్తి స్థాయిలో నియమింపజేయటం, అందులో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఉండటం నిజంగా అభినందనీయం. న్యాయమూర్తుల కొరతతో గుట్టలు గుట్టలుగా పడివున్న న్యాయార్తుల కట్టలూ కష్టాలూ పరిష్కారం కావటానికి ఈ చర్య ఉపకరిస్తుంది. కాని జస్టిస్ రమణపై ప్రజలు పెట్టుకున్న ఆశలు ఆశించిన స్థాయిలో నెరవేరలేదు. ముఖ్యంగా అవినీతిపరులైన రాజకీయ నాయకులపై ఉన్న కేసులు సంవత్సర కాలంలో పరిష్కరించాలని ఆయన సాధారణ న్యాయమూర్తిగా ఉన్నకాలంలో ఇచ్చిన ఆదేశాలు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాకెట్ వేగంతో నడుస్తాయని భావించిన దేశ ప్రజలు వాటి నత్తనడకను చూసి నివ్వెర పోయారు. 224 మంది న్యాయమూర్తుల నియామకానికి కారకులైన జస్టిస్ రమణ నేతృత్వంలోని కొలీజియం కూడా పాలకులకు ఇష్టంలేని నిజాయితీపరులైన వ్యక్తుల్ని సిఫార్సు చేయలేకపోయింది. దేశంలో న్యాయమూర్తులందరికంటే సీనియర్ అయిన రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అశ్రిత్ అబ్దుల్ హమీద్ ఖురేషి సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందకుండానే పదవీ విరమణ చేయాల్సిరావటం న్యాయవ్యవస్థ స్వతంత్రకు మాయని మచ్చకాదా? ప్రస్తుత హోమ్‌మంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వటం, లోకాయుక్తగా నిజాయితీపరుడైన జస్టిస్ మెహతా నియామకాన్ని మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అప్పటి గుజరాత్ గవర్నర్ నిర్ణయిస్తే దానిని సమర్ధించటం లాంటి మంచి చర్యలే ఖురేషి పాలిట శాపాలయ్యాయి.గతంలో, ఒకసారి బోబ్డే సి.జె.ఐ కాలంలో ఖురేషిని సుప్రీంన్యాయమూర్తిగా సిఫారసు చేసే విషయంలో బోబ్డేతో పాటు కొలీజియంలో ఆనాడు ఎన్.వి. రమణ, రోహిన్‌టన్ నారిమన్, లలిత్, ఖన్విల్కర్‌లు సభ్యులుగా వున్నారు. ఈ విషయంలో వీరి మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి. అంటే పాలకులకు అనుకూలంగా పావులు కదిపేవారు ఆనాటి కొలీజియంలో కొందరు ఉన్నారనే కదా. అంతకుముందు హెచ్.ఎల్. దత్తు ప్రధాన న్యాయమూర్తిగా వున్న కాలంలో కూడా ఈ కారణాల వలనే ఎవరినీ సుప్రీంకోర్టుకు సిఫారస్ చేయలేక పోయారు. ప్రజల న్యాయమూర్తిగా సీనియర్లతో ప్రశంసలు అందుకున్న జస్టిస్ రమణ అంతర్జాతీయ మధ్యవర్తిత్వ న్యాయస్థానాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటంపై విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రధాన న్యాయమూర్తులుగా కొద్దిరోజులో, నెలలో పనిచేసిన వారు ప్రభావంతమైన ముద్రవేసే అవకాశం లేదు. కానీ, 4 సంవత్సరాల పైబడి ప్రధాన న్యాయమూర్తి గా వున్న జస్టిస్ భువనేశ్వర ప్రసాద్, 45 నెలలు పదవిలో వున్న జస్టిస్ ఎ.ఎన్. రేలు గొప్ప ప్రభావాన్ని కల్గించలేదు. ఏడేళ్ళు ఈ పదవిలో వున్న ఏకైక వ్యక్తి జస్టిస్ వై.వి.చంద్రచూడ్ కాలంలో చారిత్రాత్మకమైన షా బానో కేసు జరిగింది. ముస్లిం స్త్రీలకు మనోవర్తి హక్కును కల్పిస్తూ తీర్పు చెప్పగా రాజీవ్ గాంధీ ప్రభుత్వం ముస్లిం మతాచార్యుల ప్రోద్బలంతో దానికి వ్యతిరేకంగా ఒక చట్టం తెచ్చి ముస్లిం స్త్రీలకు తీవ్ర అన్యాయం చేసింది. ఇదే చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తి కాకపూర్వం జీవించే హక్కుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన మెజారిటీ సభ్యుల్లో వున్నారు ఎమర్జెన్సీ కాలంలో. పైగా ఆనాటి పాలన మీద "వజ్ర సమానమైన ఆశ వుంది" అని కూడా అన్నారు. కన్నభిరాన్ గారు అభిప్రాయపడినట్లు ఆ కాలంలో "సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భయంలో మునిగిపోయారు. మహత్తరమైన తీర్పులిచ్చిన 'ప్రజా న్యాయమూర్తులు' సైతం ప్రజల అభిమతానికి వ్యతిరేకంగానే ప్రవర్తించారు. కేవలం 28 నెలలు మాత్రమే పదవిలో ఉన్న జస్టిస్ యస్.హెచ్. కపాడియా కాలంలో దేశ వ్యాపితంగా న్యాయవ్యవస్థలో అవినీతికి గాని ఇతర చట్ట వ్యతిరేకమైన పనులకు గాని ఆస్కారం లేకుండా భయపడే పరిస్థితి ఉండేది. అంటే సుప్రీం ప్రధాన న్యాయమూర్తి తల్చుకుంటే ఆ వ్యవస్థని మొత్తం గాడిలో పెట్టగలడని కపాడియా కాలం నిరూపించింది.తన తీర్పుల కారణంగా ప్రధాన న్యాయమూర్తి కాలేకపోయిన వారు కూడా సుప్రీంకోర్టులో ఉన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జీవించే హక్కు (ఆర్టికల్ 21)ని సస్పెండ్ చేయటాన్ని ఆమోదించకుండా 'ఎమర్జెన్సీలో జీవించే హక్కు సస్పెండ్ చేసినపుడు, పోలీసులు చంపేసిన వ్యక్తికి ఎమర్జెన్సీ తర్వాత ప్రాణం పోయటం సాధ్యమా?' అని ప్రశ్నించిన జస్టిస్ హాన్స్‌రాజ్ ఖన్నా ఆ తీర్పు చెప్పిన వెంటనే తన సోదరికి ఫోన్ చేసి, నేనీరోజు ఇచ్చిన తీర్పు నన్ను ప్రధాన న్యాయమూర్తి కాకుండా చేస్తుంది' అని చెప్పుకున్నారు. అనుకున్నట్లే ఇందిరాగాంధీ 1976లో ఖన్నాను కాదని జూనియర్ అయిన జస్టిస్ బేగ్‌కి ఇచ్చింది. న్యాయం కోసం అత్యున్నత హోదాను వదులుకున్న జస్టిస్ ఖన్నా లాంటి వారు, భవిష్యత్తులో తనకు పదోన్నతి రాదని, ఇతర కష్టాలు వుంటాయని తెలిసీ ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చిన జస్టిస్ జగ్‌మోహన్‌లాల్ సిన్హాలాంటి వారు ఉండటం వలనే న్యాయ వ్యవస్థ ఉన్నతంగా ఉండగలుగుతుంది.ఇక న్యాయ వ్యవస్థకి కళంకం అంటగట్టిన వారిలో జస్టిస్ రంజన్ గోగోయ్‌ని ప్రధానంగా చెప్పాలి. తనపై లైంగిక వేధింపుల ఆరోపణ చేసిన కింద ఉద్యోగినితో పాటు, పోలీసు ఉద్యోగాలు చేస్తున్న ఆమె భర్తని, బావని కూడా ఉద్యోగాల నుండి తొలగింపచేయటమే గాక తనపై వచ్చిన ఆరోపణలు విచారించే ధర్మాసనంలో తానే వుండటం చేశాడు. న్యాయమూర్తి ముద్దాయి ఒకరేకావటం ఎంత అసంబద్ధమో సాదా జనానికే తెల్సు. పదవీ విరమణ చివరి రోజు పాలకపక్షానికి అనుకూలమైన తీర్పు ఇవ్వటమే కాక, తర్వాత రాజ్యసభ సభ్యత్వాన్ని పొందటం ఆ పదవీ ఔన్నత్యానికి భంగంకరం. గతంలో ప్రఖ్యాత న్యాయవాది ప్రశాంత్ భూషణ్ 18 మంది సుప్రీం ప్రధాన న్యాయమూర్తుల్లో నగంమంది 'అవినీతి'పరులు అన్నందుకు ఆయనపై కంటెప్ట్ నమోదు చేశారు. అవినీతి అంటే కేవలం ఆర్థికపరమైనది కాదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ఆ తర్వాత 8 మంది ప్రధాన న్యాయమూర్తుల అనౌచిత్యాన్ని సోదాహరణంగా నిరూపిస్తూ మూడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారు. దురదృష్టవశాత్తూ ఆ కేసు విచారణకు నోచుకోకుండానే ఇటీవల మూసివేయబడింది. అది విచారించి వుంటే న్యాయ మూర్తుల ఔచిత్యరహిత పద్ధతులపై దేశ ప్రజలకు మరింత స్పష్టత వచ్చి వుండేది. రాష్ట్రాలలోగాని, సుప్రీంకోర్టులోగాని ప్రధాన కక్షిదారు కేంద్ర ప్రభుత్వమే. అలాంటిది న్యాయమూర్తుల్ని నియమించే అధికారం కేంద్రం చేతికిచ్చి కేవలం సిఫారసు చేసే పోస్టుమేన్ పాత్ర సుప్రీం సీజే నిర్వహించటం రాజ్యాంగబద్ధమైన విషాదం.

రచ్చగెలిచి ఇంట ఓడిన రాజనీతిజ్ఞుడు!

సోవియట్ యూనియన్ ఆఖరి అధ్యక్షుడు, ఆ దేశ కమ్యునిస్ట్ పార్టీ చిట్టచివరి జనరల్ సెక్రెటరీ మిఖాయిల్ సెర్గివిచ్ గోర్బచేవ్ (1931-2022) ఇటీవలి మరణంతో సోవియట్ యూనియన్ ఆఖరి సజీవ చిహ్నం కనుమరుగైపోయింది. ఒక అగ్రదేశానికి అధినేతగా చరిత్రగతిని ఒక మలుపు తిప్పిన ఆయన తన ప్రజల దృష్టిలో అసమర్థుడుగా, పశ్చిమ దేశాల ఏజెంట్‌గా ముద్రవేయించుకుని అనేక అవమానాల మధ్య ముప్పై సంవత్సరాలు గడిపారు.రక్తసిక్తమైన రష్యా చరిత్రలో, అంతటి మహాసామ్రాజ్యం కుప్పకూలినా ఒక్క రక్తపు బొట్టు నేలరాలకుండా అధికారం బదలాయింపు జరిగిందంటే అది గోర్బచేవ్ గొప్పతనం. ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు అని చెప్పుకునే అమెరికాలో ఇటీవల అధ్యక్ష ఎన్నికల తర్వాత అధికార మార్పిడి సందర్భంలో జరిగిన సంఘటనలతో పోల్చితే గోర్బచేవ్ గొప్పదనం అర్థం అవుతుంది. రష్యాలో ఆయనపై సాగిన విద్వేష పూరిత ప్రచారం ఎంతగా నాటుకుందీ అంటే, ఆయన 1996లో రష్యా అధ్యక్ష పదవికి అభ్యర్థిగా ప్రచారానికి వెళ్తే, వచ్చింది గోర్బచేవ్ డమ్మీ అనీ, అసలు గోర్బచేవ్ విదేశాలకు పారిపోయాడనీ గుసగుసలాడేవారట. అప్పటి నేతలు ఆయన ఎన్నికల ప్రచారానికి అడ్డంకులు కల్పించడమే కాక, భౌతిక దాడికీ తెగించారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి, ఒక్క శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయని ప్రకటించారు. ఆయన్ను వేధించి, అవమానించి, దేశం నుండి తరిమేయడానికి ప్రయత్నాలు చేశారు. ఎలిత్సిన్ అధ్యక్షుడుగా ఉన్నంత కాలం ఈ వేధింపుల పర్వం కొనసాగింది. అనేక దేశాలు ఆయనకు ఆహ్వానం పలికాయి కానీ ఆయన తన దేశం వదిలి వెళ్ళలేదు. గోర్బచేవ్ ఫౌండేషన్ ద్వారా వైద్య, ఆరోగ్య రంగాలలో ప్రజలకు సేవలు చేశారు. గోర్బచేవ్ పట్ల రష్యా అధ్యక్షుడు ఎలిత్సిన్‌కు ఉన్న వ్యక్తిగత విద్వేషం, ఆయన్ని గద్దె దింపాలన్న కుటిలత్వమే యూనియన్ విచ్ఛిన్నం కావడానికి కారణం. తెరవెనుక అమెరికా అదృశ్య హస్తం ఉందనే ఉంది.1995లో అధికారం చేపట్టిన తర్వాత, అప్పటి వరకు కమ్యూనిస్ట్ పార్టీ నియంతృత్వ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు గోర్బచేవ్ తన గ్లాస్నోస్ట్ (పారదర్శకత), పెరిస్త్రోయిక (పునర్ నిర్మాణం) విధానాల ద్వారా స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే అవకాశం కల్పించి, ప్రజాస్వామ్య శక్తులకు ప్రాణం పోశారు. అయితే అవే శక్తులు ఏకమై అయన్ని పదవీచుతుడ్ని చేయటంతో బాటు, దేశాన్ని ముక్క చెక్కలు చేశాయి. రష్యా విప్లవం అనంతరం 1922లో రష్యా, ఉక్రెయిన్, బైలోరష్యా, ట్రాన్స్ కాకసస్ రిపబ్లిక్‌లు (ట్రాన్స్ కాకసస్ తర్వాత జార్జియా, ఆర్మేనియా అజర్బేజాన్‌లుగా ఏర్పడింది) యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఏర్పాటు చేస్తూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందం ప్రకారం వీటికి ఎప్పుడైనా యూనియన్ నుండి విడిపోయే హక్కుంది. వ్యవస్థాపక సభ్య దేశాల హోదా అడ్డం పెట్టుకునే, 1991లో వీటి నాయకులు ఏకమై యూనియన్‌ను చిన్నాభిన్నం చేశారు. గోర్బచేవ్ పుణ్యమాని స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించటంతో 70 సంవత్సరాలుగా అణిగి మణిగి ఉన్న సోవియట్ యూనియన్ నిర్మాణంలోని అంతర్గత సమస్యలు, జాతులు, భాషలు, జాతీయత, వేర్పాటువాదం అన్నీ ఒక్కసారిగా పెల్లుబికాయి. యూనియన్ నుండి విడిపోవాలనే డిమాండ్ అన్ని రివబ్లికుల్లో ఉధృతం అయ్యింది. యూనియన్ కొనసాగించాలా వద్దా నిర్ణయించేందుకు దేశమంతటా ప్రజాభిప్రాయ సేకరణకు సుప్రీం సోవియట్ సిద్ధపడింది. 1991 మార్చి 17వ తేదీన రహస్య బ్యాలెట్ విధానంలో ఓటింగ్ జరిగితే, 78 శాతం ఓటర్లు యూనియన్ కొనసాగింపుకు అనుకూలంగా ఓటు వేశారు. తదనుగుణంగా రిపబ్లిక్ నాయకులతో చర్చించి, కొత్త యూనియన్ ముసాయిదా ఒప్పందాన్ని గోర్బచేవ్ సిద్ధం చేశారు. ఇంతలో ఆగస్టు తిరుగుబాటు జరిగి ఎలిత్సిన్ రష్యాలో తిరుగులేని నాయకుడిగా అవతరించాడు. గోర్బచేవ్ పరిస్థితి దయనీయంగా మారింది. కొత్త యూనియన్ ఒప్పందాన్ని ఆమోదించకుండా రిపబ్లిక్ నాయకులు కాలం గడిపి, చివరికి 1991, డిసెంబర్ 8వ తేదీన రష్యా, ఉక్రెయిన్, బైలో రష్యా నాయకులు రహస్యంగా సమావేశమై 1922లో కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేస్తూ, సోవియెట్ యూనియన్‌కు ముగింపు పలికారు. కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ను ఏర్పాటుచేస్తూ బెలివెజా ఒప్పందం కుదుర్చుకున్నారు. తర్వాత జార్జియా మినహా మిగిలిన 11 రిపబ్లిక్‌లు కూడా బెలివెజ ఒప్పందాన్ని అంగీకరించడంతో సోవియట్ యూనియన్ రద్దయిపోయింది. తన ప్రయత్నాలేవీ ఫలించకపోవడంతో అధ్యక్ష పదవికి గోర్బచేవ్ రాజీనామా చేశారు, తర్వాత రోజు సుప్రీమ్ సోవియట్ తనను తాను రద్దు చేసుకుంది.సోవియట్ యూనియన్ పతనాన్ని ఆ దేశ ప్రజలు కోరుకోలేదు, అందుకోసం ఏ తిరుగుబాటు జరగలేదు. అది కేవలం కమ్యూనిజం చెట్టు నీడలో సామంత రాజులుగా వెలుగొందిన నాయకులంతా, తాము సార్వభౌములుగా ఎదగడానికి చేసిన కుట్ర. ప్రజాభిప్రాయాన్ని కాలరాసి దేశాన్ని ముక్కలు చెక్కలు చేసిన బెలివేజ ఒప్పంద నాయకులు తర్వాత తామే పాలకులై ఆయా దేశాల సహజ, ఆర్థిక వనరుల్ని దోచేస్తున్న ఒలిగార్కీలను పెంచి, పోషిస్తూ పాలన సాగించారు. గోర్బచేవ్‌ను మాత్రం వనిగట్టుకొని విలన్ చేశారు.గోర్బచేవ్ అనేక చారిత్రక మార్పులకు కేంద్ర బిందువు. కమ్యూనిస్ట్ పార్టీ నియంతృత్వంలో నలిగిపోతున్న రష్యా ప్రజలకు, తూర్పు ఐరోపా దేశాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కల్పించి, ప్రజాస్వామిక సోషలిజం వైపు పయనించడానికి ప్రయత్నించాడు. క్షణక్షణం అణుయుద్ధ భయంతో బ్రతుకుతున్న మానవాళిని రక్షిస్తూ, నిరాయుధీకరణ, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందాల ద్వారా ప్రపంచాన్ని శాంతి వెలుగులవైపు నడిపించాడు. అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్, సోవియట్ యూనియన్ పతనానంతరం ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిందని ప్రకటించాడు కానీ, నిజానికి 1985లో గోర్బచేవ్ బాధ్యతలు స్వీకరించడంతోనే ముగిసింది. అంతర్జాతీయంగా ఎన్నో చారిత్రక విజయాలు సాధించిన గోర్బచేవ్ స్వదేశంలో మాత్రం అనామకుడిగా మిగిలిపోయి, అవమానాలు భరిస్తూ కన్నుమూయడం ఓ విషాదం.

మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యను ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి: జా తీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, లోకే ష్ ల పై కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యల పై టీడీపీ నేతలు పిర్యాదు చేయడానికి గుడివాడ పో లీస్ స్టేషన్ కు వెళ్లే మార్గ మధ్యలో కంకిపాడు టోల్గేట్ వద్ద టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరా మ్ రాజగోపాల్ తాతయ్యని పోలీసులు అడ్డుకుని గ న్నవరం నియోజకవర్గం ఉంగుటూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అవినీతికి తావు లేనిదే ఈ ప్రభుత్వం: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి:మం డలపరిధిలో కే అగ్రహారం గ్రామంలో ముఖ్యమంత్రి జ గన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మూడవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్ర భుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారికి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే అ డిగి తెలుసుకుని అక్కడికక్కడే అధికారులతో మాట్లా డి వారి సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పరిష్క రించే ప్రయత్నం చేశారుఈ సందర్భంగా అయన మా ట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎటు వంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు,అగ్రహారం గ్రామంలో మూడేళ్లలో లబ్ధిదారులకు 7 కోట్ల 50 ల క్షలు రూపాయలకు పైగా లబ్ధి పొందారనిగతంలో ఒక రూపాయి కూడా లబ్ధి పొందని లబ్ధిదారునికి నేడు వా రి కుటుంబానికి లక్ష రూపాయలకు పైగా లబ్ధి పొంది సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్య క్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరా వు,మండల పార్టీ అధ్యక్షుడు చిలుకూరు శ్రీనివాస్,స ర్పంచ్ ఆవుల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ ఆవుల శ్రీను, ఉప సర్పంచ్ శ్రీను,తదితర గ్రామ ముఖ్య నా యకు లు,వివిధ గ్రామాలనాయకులు, అధికారులు ,సచివా లయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక ప్రార్థనలు

అమలాపురం(ప్రజా పాలన):కాంగ్రెస్ అగ్రనేత యువ నాయకులు రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మొదలుపెట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం అవ్వాలని రాహుల్ గాంధీగారికి సంపూర్ణ ఆరోగ్యం శక్తిబలము చేకూరాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాఅమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో అమలాపురం నియోజకవర్గం లో ఉన్న స్థానిక మన్న చర్చ్ లో పాస్టర్ లతో ప్రత్యేక ప్రార్థనలు చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలోఅమలాపురం పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి రూరల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస్ , పిసిసి అధికార ప్రతినిధి ముసిణి రామకృష్ణారావు , ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ దేవరపల్లి రాజేంద్ర బాబు మెహబూబా షకీలా , ?ఒబిసి డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ రెడ్డి బాబు, అరలపల్లి ముత్యాల రావు,బాబు అయితా బత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రెబల్ స్టార్ కు మెగా అభిమానుల నివాళులు

నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రముఖ సినీనటుడు, మాజీ కేంద్రమంత్రి యు.వి కృష్ణంరాజు మృతి పట్ల నరసాపురం నియోజవర్గ చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానులు ఘన నివాళులర్పించి కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలియజేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మెగా అభిమానులు రెబల్ స్టార్ కృష్ణంరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన కృష్ణంరాజు మృతి తమను తీవ్ర ద్రిగ్భాంతికి గురిచేసిందని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చిరు, పవన్ అభిమానులు కోపల్లి శ్రీనివాస్, చెన్నంశెట్టి నాగు, పొలిశెట్టి సాంబ, బోయిడి శ్రీను, గుగ్గిలపు శివరామకృష్ణ, యాదంరెడ్డి సుబ్బారావు, పిల్లా శ్రీహరి, బళ్ళ సత్తిబాబు, పొలిశెట్టి మాణిక్యాలరావు, కొట్టు బాబి, అడ్డాల రమేష్, అడ్డాల బాబి, గ్రంధి నాని, యాతంమహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నానిపై తెదేపా నేతల ఫిర్యాదు

భీమవరం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు ఎన్టీఆర్ కుటుంబంపై అనభ్యవదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిపై తెదేపా నాయకులు ఆదివారం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు వారి కుటుంబ సభ్యులపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలపై భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని సంతకాల సేకరణ ద్వారా వెన్నుపోటు, శవ రాజకీయాలపై పుట్టిన వైయస్సార్ పార్టీలో బూతుల ఎమ్మెల్యేగా గుర్తింపుపొందిన కొడాలి నాని నోరుని అదుపులో పెట్టుకోవాలని హితవుపలికారు. డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ క్లీనర్ స్థాయి నుండి మంత్రి స్థాయికి ఎదిగిన కొడాలి నాని క్లీనర్ భాష మాట్లాడ్డంపై రాష్ట్రంలోని ప్రతి మహిళ సిగ్గు పడుతున్నారని విమర్శించారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ వైసీపీ నాయకులతో ఎన్టీఆర్, చంద్రబాబు కుటుంబాలను అవమానపరిస్తే చూస్తూ ఊరుకోమని జగన్ తాను అధికారంలోకిరావటం కోసం తనసొంత బాబాయిని హత్య చేయించి సిబిఐ ఎంక్వైరీ కావాలని తాను ముఖ్యమంత్రి అవ్వగానే సిబిఐ ఎంక్వయిరీ అవసరంలేదని తన సొంత తల్లిని, చెల్లిని నడిరోడ్డు మీదకి నెట్టివేసిన సంగతి తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ తెలుసని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన క్లీనర్ కొడాలి నానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దు ఏసుపాదం, మాదాసు కనకదుర్గ, మైలాత్తుల హైజాక్ బాబు, చెల్లబోయిన సుబ్బారావు, గంటా త్రిమూర్తులు, సయ్యద్ నసీమాబేగం, చెల్లబోయిన గోవింద్, బొక్కా సూరిబాబు, కటికల పల్లారావు, పంతం వెంకటసతీష్, పామర్తి వెంకటరామయ్య, బండి రాజేష్, ఎస్కే రబ్బానీ, ఎండి ఫిరోజ్, కొంద్రు శ్రీనివాస్, నల్లం గంగాధర్, చిరుకూరి రామకృష్ణచౌదరి, యలమంచిలి శ్రీనివాస్, మల్లువలస రాము, భూపతిరాజు బుజ్జిరాజు, పాల శ్రీరామదాస్, మండవల్లి ఈశ్వర్, పడమట సోమేశ్వరరావు, మాత సురేష్ బాబు, తుంపుడి వెంకటకృష్ణగుప్తా, పాల రామకృష్ణ, మేకా సుబ్బారావు, మరపట్ల శ్యాంబాబు, బొక్కా శ్రీనివాస్, కొరిపల్లి శ్రీనివాస్, వజ్జిపర్తి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్ ని పరామర్శించిన నాయకులు

అమలాపురం (ప్రజా పాలన): ఇటీవలే అస్వస్థకు గురై కోలుకుని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ని అమలాపురం, అల్లవరం మండలాలుకి చెందినవైస్సార్సీపీ నాయకులు కలిసి ఆదివారం పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో దేవగుప్తం గ్రామానికి చెందిన వైసిపి యువజన నాయకులు చింతా రామకృష్ణ,గూడాల గ్రామ సర్పంచ్ దాకారపు చిరంజీవి, ఉల్లింగిసత్తిబాబు, చింతా వెంకటేశ్వరరావు,ముత్తబత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

కృష్ణంరాజు మరణం తీరనిలోటు: ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :కేంద్ర మాజీమంత్రి, ప్రముఖ సినీహీరో కృష్ణంరాజు మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. మొగల్తూరు గ్రామంలో జన్మించిన కృష్ణంరాజు సినీ ఇండస్ట్రీలో ఒక ప్రముఖ హీరోగా స్థానం సంపాదించుకుని, అనంతరం రాజకీయాలలో తనకంటూ ఒక ముద్రవేసుకున్న కృష్ణంరాజు కేంద్రంలో వాజ్ పేయి ప్రభుత్వంలో రక్షణశాఖ, విదేశాంగ, గ్రామీణ అభివృద్ధి శాఖల సహాయమంత్రిగా పనిచేసి దేశ ప్రజలకు విశిష్ట సేవలు అందించారని అన్నారు. ముఖ్యంగా నరసాపురం పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో కూడా అభివృద్ధిపరంగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకున్నారని తెలిపారు. ఆయన మరణం సినీ పరిశ్రమకే కాకుండా రాజకీయపరంగా కూడా తీరనిలోటని అన్నారు. కృష్ణంరాజు ఎంత ఉన్నతస్థాయికి చేరుకున్నా ప్రజలకు మాత్రం ఆపద్బాంధవుడులా వారి మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని ఆయన మొగల్తూరులో జన్మించడం వల్ల పశ్చిమగోదావరి జిల్లా పేరును దేశవ్యాప్తంగా ప్రజలకు తెలిసేలా చేశారని ఆయన సినీ రంగంలోనూ, రాజకీయాల్లోనూ రాణించారని గుర్తు చేశారు. సినీ ఇండస్ట్రీలో, రాజకీయాల్లో వివాద రహితుడిగా పేరుగాంచిన కృష్ణంరాజు మరణం తనను కలచివేసిందని ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆక్వా కంపెనీపై చర్యలు తీసుకోండి సిపిఎం పార్టీ డిమాండ్

అయినవిల్లి (ప్రజా పాలన) డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం పోతుకుర్రు గ్రామంలో ఆక్వా కంపెనీ నుండి వదులుతున్న వ్యర్థాలు జలాలు వంటబోదెలులోకి నివాసప్రాంతాలలోకి వదిలి వేయడం వల్ల చుట్టుప్రక్కల నివాస ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం పార్టీ బృదం ఆదివారం ఈప్రాంతాలో పర్యటన చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూతక్షణంఈఆక్వాకంపెనీపై చర్యలు తీసుకోవాలని ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆక్వాకంపెనీ అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్తులు వ్యర్థ జలాల వల్ల తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నామని చర్మవ్యాధులు శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నామని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ముందు తమ బాధను వెలిబుచ్చారు ఎన్నిసార్లు విన్నవించినా యాజమాన్యం స్పందించడం లేదని దుర్వాసన వెదజల్లడం వ్యర్థజలాలను వదలకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు చేస్తున్నా నిర్బంధంగా ఉద్యమాన్ని నీరుగార్చుతున్నారు తప్ప గ్రామస్తుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని వారు వాపోయారు గ్రామంలోని కొంతమంది బ్రోకర్లకు ఆక్వా కంపెనీ యజమానులు డబ్బులు ఎరచూపి గ్రామస్తులు సమస్యలు పరిష్కారం చూపడం లేదని వారు వాపోయారు ఇలాగే వ్యర్థ జలాలు దుర్వాసన కొట్టే వాయువులు విడుదల చేస్తే రాబోయే కాలంలో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడతారని ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే పోతుకుర్రు లో ఉన్న ఆక్వా కంపెనీ పై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు ఆ దిశగా ఆలోచన చేయాలని పోతుకుర్రు మాగాం శీలం పాలెం కే జగన్నాదపురం సోమరాజు పేట గుమ్మడివారిపేట గ్రామస్తులు కాశి వీరవెంకటసత్యానారాయణ మంగాయమ్మ దుర్గాభవాని వెంకాయమ్మ జానూ తదితరులు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు జి దుర్గా ప్రసాద్ అయినవిల్లి మండల కార్యదర్శి కుడుపూడి రాఘవమ్మ ముమ్మడివరం మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్డ్ జేఈఈలో మెరిసిన చైతన్య ఆణిముత్యాలు

నందిగామ సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి: ఇ టీవల జరిగిన అడ్వాన్సుడ్ జేఈఈ 2022వ సం వ త్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలలో పట్ట ణంలోని చైతన్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మూడు ర్యాంకులను కైవసం చేసుకుందని ఆ కళాశా ల ప్రిన్సిపాల్ అమరనేని రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యా ర్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మా నించారు ఈ ర్యాంకులు సాధించిన వారిలో వీరంశెట్టి రశ్మిత 11 01 వేగినేటి వర్షిత రామ్ 1892వ ర్యాంకు వనమాదల ఇందూ స్ట్రీ 11164 ర్యాంకు సాధించి క ళాశాల కీర్తిని నలు దిశల వ్యాపింప చేశారు ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ ఇంత టి ఘన విజయాన్ని సాధించడాని కి కృషిచేసిన అ ధ్యాపక అధ్యాపకేతర విద్యార్థినీ విద్యార్థులకు తన యొక్క ఆశీస్సులు అందించారు ఇలాంటి విజయాలు భవిష్యత్తులో మరెన్నో సాధించి విద్యార్థుల తల్లిదం డ్రులకు వారి జీవితాలకు గొప్ప బాటలు వేసుకోవాల ని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అమరనేని కార్తీక్ శాంతి ప్రత్యూష అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

బీసీ సంక్షేమ సంఘం కమిటీల నియామకం

నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :జాతీయ బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గ సమావేశం ఆదివారం స్థానిక ఆంధ్రాబ్యాంక్ రోడ్డులోని విశ్వబ్రాహ్మణ కళ్యణమండపం నందు నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమసంఘం ప్రచారకమిటీ ఇంచార్జి ముద్దాడ గణేష్ భవానీ, జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గం నుండి వివిధ కులసంఘాల నాయకులు పాల్గొని నియోజకవర్గంలో జాతీయ బీసీ సంక్షేమసంఘం కమిటీలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. నరసాపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా మైల వసంతరావు, యూత్ అధ్యక్షుడిగా దొంగ మురళి, పట్టణ అధ్యక్షుడిగా సందక రామకృష్ణ, యూత్ అధ్యక్షుడిగా కొల్లాటి సాంబమూర్తి రాజు, నరసాపురం మండల అధ్యక్షులుగా ఒడుగు జనార్దన్, కడలి ఆదినారాయణ, మొగల్తూరు మండల అధ్యక్షులుగా మోకా శ్రీనివాస్, బొక్కా చంటి, మొగల్తూరు పట్టణ అధ్యక్షుడిగా బర్రె రామస్వామిలను నియమించి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ చట్ట సభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలు రాజ్యాధికారం కోసం పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు.

హీరో కృష్ణంరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ మొండితో అరుణ్ కుమార్

హైదరాబాద్ సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి ప్ర ముఖ సినీ నటులు కృష్ణంరాజు పోస్ట్ కోవిడ్ సమస్య లతో బాధ పడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. వారి పార్థివ దేహాన్నిశాసనమండలి సభ్యులు డాక్టర్ అరుణ్ కుమార్ నివాళులర్పించారు అనంతరం ఆయన బాల్య స్నేహితుడు అయినటు వంటి హీరో ప్రభాస్ ను పరామర్శించి కొంతసేపు ప్రభా స్ తో ముచ్చటించారు అనేక విషయాలపై చర్చించా రు పక్కనే యువ హీరో నందమూరి తారక రామారా వు ఆయన సోదరుడు హీరో కళ్యాణ్ రామ్ ఇంకా ఎం తో మంది సినీ ప్రముఖులు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

కృష్ణంరాజుకు నివాళులర్పించిన నాయకర్

మొగల్తూరు, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ కేంద్రమంత్రి, ప్రముఖ సినీ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు మృతి చెందడం సినీ, రాజకీయ రంగాలకు తీరనిలోటని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం అయినా మొగల్తూరులోని కృష్ణంరాజు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో రెబల్ స్టార్ గా పేరు గడించిన గొప్ప నటుడు పార్లమెంట్ సభ్యునిగా రాష్ట్రానికి సేవలు అందించిన వ్యక్తి కృష్ణంరాజని ఆయన మరణవార్త బాధాకరమని అన్నారు. జనసేన పార్టీ తరపున ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ కృష్ణంరాజు కుటుంబసభ్యులకు, అభిమానులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.

చంద్రబాబు కుటుంబంపై కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన టిడిపి

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 11: మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి ఖండించారు. సభ్య సమాజం తలదించుకునేలా కొడాలి నాని వాక్యాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. గుడివాడ పట్టణంలోని తమ కార్యాలయంలో పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జి మీడియాతో మాట్లాడారు. ప్రజా ప్రతినిధి అయ్యి ఉండి, కొడాలి నాని వాక్యాలు జుగుప్సాకరంగా ఉన్నాయని పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. 33ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఇలాంటి భాషను, ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదని ఆయన పేర్కొన్నారు. మహిళలను అవమానపరిచేలా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న కొడాలి నాని ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని ఎన్నికల సంఘానికి పిన్నమనేని వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు కుటుంబాన్ని అవమానపరిచేలా మాట్లాడిన కొడాలి నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పిన్నమనేని బాబ్జి హెచ్చరించారు. గుడివాడ అంటే బూతులు ఎమ్మెల్యే ఊరుగా మారిపోయిందని, అభివృద్ధిని గాలికొదిలి కేవలం రాజకీయ స్వార్థానికి దేశంలోనే గొప్ప నాయకుడైన చంద్రబాబు కుటుంబం గురించి నోటికి వచ్చినట్లు మాట్లాడడం దుర్మార్గమని, కొడాలి నానికు రోజులు దగ్గర పడ్డాయని ప్రజా క్షేత్రంలో ఆయనకు గుణపాఠం తప్పదని బాబ్జి హెచ్చరించారు. తమ క్రమశిక్షణను చేతకానితనం అనుకుంటే కొడాలి నాని మూల్యం చెల్లించుకోక తప్పదని, నోరు అదుపులో పెట్టుకొని ఆయన ఇక మీద మాట్లాడాలని బాబ్జి హితువు పలికారు.

చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా కృషి చేయాలి: టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం. యం.కొండయ్య

చీరాల, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : టిడిపి అధికారంలోకి రావటమే ధ్యేయంగా, చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా, టిడిపి నాయకులు, కార్యకర్తలు,సైనికుల్లా కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య పిలుపు నిచ్చారు. చీరాల నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియో జకవర్గ ఇంచార్జి యం.యం. కొండయ్య అధ్యక్షతన చీరాల నియోజకవర్గ పరిధిలోని, చీరాల మండలం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, టీడీపీ నేతలతోనూ విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వేటపాలెం మండలం పరిధిలోని తెలుగుదేశం పార్టీ వారికి,బాపట్ల పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చింతా.రామకృష్ణా రావు (రాము) అధ్యక్షతన, దేశాయిపేటలో,వేటపాలెం మండల గ్రామ పార్టీ అధ్యక్షు లు,ముఖ్యనాయకులతో, వేర్వేరుగా విస్తృత స్థాయి సమా వేశాలు నిర్వహించారు. కమిటీలు, సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని, పలు సలహాలు, సూచనలు అందజేసి, భవిష్యత్ కార్యాచర ణ పై చర్చించడం జరిగింది. ఆయా విస్తృత స్థాయి సమీక్షా సమావేశాలలో చీరాల,వేటపాలెం గ్రామ పార్టీల అధ్యక్షులు, టిడిపి నేతలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు మహాపాదయాత్ర ప్రారంభం

గుంటూరు: నవ్యాంధ్ర చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. అమరావతి రైతులు చేపట్టిన 630 కిలోమీటర్ల మహాపాదయాత్ర సోమవారం నుంచి ప్రారంభమవుతోంది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా, అమరావతినే రాజధానిగా కొనసాగించాలంటూ భూములిచ్చిన రైతులు, రాజధాని అమరావతిలోని 29 గ్రామాల ప్రజలు చేపట్టిన ఉద్యమానికి వెయ్యిరోజులకు చేరుకున్న నేపథ్యలో అమరావతివాసులు ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. అమరావతిలోని వెంకటపాలెం గ్రామం నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి వరకూ సాగే 630 కిలోమీటర్ల ఈ మహా పాదయాత్ర సోమవారం ఉదయం లాంఛనంగా పారంభమవుతుంది. వెంకటపాలెంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి యాత్రను ప్రారంభించనున్నారు. ఉదయం 5 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అమరావతి రైతులు శాస్త్రోక్తంగా పాదయాత్రను ప్రారంభించనున్నారు. 600 మందితో యాత్రకిందటేదాది నవంబరు 1న చేపట్టిన 'న్యాయస్థానం టూ దేవస్థానం' పాదయాత్ర కూడా వెలగపూడిలోని హైకోర్టు నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకూ 400 కిలోమీటర్ల మేర సాగింది. ప్రభుత్వం, అధికార యంత్రాంగం, అధికారపార్టీ నాయకగణం ఎన్ని ఆటంకాలు కలిగించినా రైతులు పట్టుదలతో ఆ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. తాజాగా చేపట్టిన పాదయాత్ర గత పాదయాత్ర కంటే సుదీర్ఘమైనది. సంక్లిష్టమైనది కూడా అయినప్పటికీ 600 మంది పాదయాత్రికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు కూడా. వీరంతా 60 రోజుపాటు 630 కిలోమీటర్ల మేర పాదయాత్ర ముగిసేవరకూ పాదయాత్రలో కొనసాగుతారు. కాగా పాదయాత్రకు ప్రభుత్వం, పోలీసు శాఖ కిందటి సారి మాదిరిగానే ఈసారి కూడా అనుమతి ఇవ్వలేదు. దీంతో అమరావతి పరిరక్షణ సమితి హైకోర్టు ద్వారా అనుమతి తెచ్చుకుంది.

మున్సిపల్ ఇంజనీరింగ్ ఎన్.ఎం.ఆర్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్స్ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి :సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కే హనుమంత రెడ్డి

వినుకొండ సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి): కనీస వేతనాలు సవరణ మున్సిపల్ ఇంజనీరింగ్ ఎన్.ఎం.ఆర్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్స్ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ సెప్టెంబర్ 15న నరసరావుపేట లోని పలనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కే హనుమంత రెడ్డి వినుకొండ నియోజకవర్గం లోని కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈరోజు సిఐటియు కార్యాలయంలో సెప్టెంబర్ 15వ తారీకు ధర్నాకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు రాష్ట్రంలోని కనీస వేతనాలు షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న సుమారు 60 లక్షల మంది కార్మికుల వేతన సవరణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించి గత 15 సంవత్సరాలుగా షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికులు కనీస వేతనాలు సవరించలేదు రాష్ట్రంలో పనిచేస్తున్న అంగనవాడి ఆశ మధ్యాహ్నం తదితర స్కీమ్ వర్కర్స్ కు గ్రాడ్యుయేట్ రిటైర్మెంట్ కల్పించాలన్నారు రాష్ట్రంలోని లక్షలాదిమంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ చాలా కాలంగా సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని వీఆర్ఏ గ్రామపంచాయతీలు మున్సిపల్ కార్మికులపై వేధింపుల నుండి కాపాడాలన్నారు భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ నిధికి సంబంధించి నా వందలాది కోట్ల రూపాయలు ప్రభుత్వం తన ఖాతాను తరలించటం సరైనది కాదన్నారు రాష్ట్రంలోని అసంఘటిత కార్మికుల అందరికీ ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్, గ్రాడ్యుట్ వర్తించేలా చట్టం చేయాలన్నారు కనీస వేతనం 26, వేల రూపాయలు చెల్లించాలని కోరారు కరపత్రం విడుదల చేసిన వారిలో సిఐటియు అధ్యక్షురాలు ఎం. తిరుమల లక్ష్మి, అధ్యక్షులు బొంకూరు. వెంకటేశ్వర్లు, అంగన్వాడి నాయకురాలు షేక్. రంజాన్ బి, డాల్ మిల్క్ కార్యదర్శి యాదాల. నరసయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు వెంకటప్పయ్య రొడ్డ. వెంక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు కార్యాలయం ప్రారంభోత్సవం

వినుకొండ సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :వినుకొండ పట్టణం లో వినుకొండ నియోజకవర్గ మాలమహానాడు నూతన కార్యాలయాన్ని ప్రారంభించటం జరిగింది. సురేష్ మహల్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం భారీగా ర్యాలీ గా బయలుదేరి మాలమహానాడు కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మరియు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం లో మాలలందరు అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, మాలలకి సమస్య వస్తే మాలమహానాడు ఎప్పుడు ముందుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు పిల్లి మేరి గుంటూరు జిల్లా అధ్యక్షులు దారా హేమప్రసాద్ సీనియర్ నాయకులు దుబ్బల దాసు మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, నర్సరావుపేట పార్లమెంట్ అధ్యక్షుడు కొంద్రు విజయ్ కుమార్, వర్కింగ్ అధ్యక్షుడు కొమ్మతోటి పౌలు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కనమాల అంకారావు, గౌరవ అధ్యక్షులు కృపయ్య,వినుకొండ నియోజకవర్గం లోని మాల ఉద్యోగస్తులు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు అభ్యుదయవాదులు మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

రాజధానులు అంశాన్ని రెఫరండంగా తీసుకొని రాజీనామాలతో ఎన్నికలకు సిద్ధమా: జీ.వి ఆంజనేయులు

వినుకొండ సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :మూడు రాజధానుల అంశాన్ని రెఫరండం గా తీసుకొని రాజీనామాలు చేసి దమ్ముంటే వైసీపీ నాయకులు ప్రజాక్షేత్రంలో ఎన్నికలకు సిద్ధమా అని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు సవాల్ విసిరారు. శనివారం విలేకరులతో మాట్లాడిన ఆయన మూడు రాజధానులు పేరుతో వైసిపి ప్రభుత్వం మూడేళ్లలో రాష్ట్ర ప్రజలకు ఏమి చేసిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రంలోని సహజ వనరులను వైసిపి ప్రభుత్వం దోచుకుంటుందని, ఉత్తరాంధ్రలో భూములు నిధులు గనులు దోపిడీ చేసి ఆ ప్రాంత ప్రజలను దోచుకుంటున్న పార్టీ వైసీపీ కాదా అని ఎద్దేవా చేశారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే ఏపీకి అల్లావుద్దీన్ అద్భుతదీపం చూపిస్తానని చెప్పిన జగన్ రెడ్డి కేసులు మాఫీ కోసం కేంద్రం వద్ద మోకరిల్లి రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన ఘనత వైసీపీది కాదా అని ఆయన ప్రశ్నించారు. అమరావతి రాజధాని కోసం రైతులు భూములను త్యాగం చేస్తే విశాఖ రాజధాని చెప్పి విలువైన భూములను కాజేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డి ప్రభుత్వానిదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మూడు రాజధానుల పేరుతో భూములను సహజ వనరులను దోచుకున్న అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. విశాఖలో చంద్రబాబు నాయుడుని అడ్డుకుంది ఉత్తరాంధ్ర ప్రజలు కాదని రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వైసిపి పెయిడ్ ఆర్టిస్టులని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైల్వే జోన్ కోసం పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చి రైల్వే జోన్ మరిచిన మీరు ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఒక్క అవకాశం అని ప్రజలను నమ్మించి ద్రోహం చేసిన ఈ వైసీపీ దుష్ట పాలనను త్వరలో ప్రజలు బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

కార్యదర్శి రొడ్డా భవాని మృతిపై జ్యూడిషల్ విచారణ జరిపించాలి: జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు డా.ఎం,ఏ, కె, భీమారావు

ఉప్పలగుప్తం: సెప్టెంబర్ 11 ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రోడ్డా భవాని ఆత్మహత్య చేసుకున్న విషయం గత రెండు నెలలుగా చర్చనీయంగా మారింది. అయితే ఆవిడ షెడ్యూల్ తెగల యలకల కులానికి చెందిన,ఆమె పంచాయతీ కార్యదర్శి ఉద్యోగిగా పనిచేస్తున్న తరుణంలో అధికార పార్టీకి చెందిన కొంత మంది పెద్దలు మానసికంగా ఒత్తిడికి గురి చేయడంతో ఆవిడ చనిపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో సుమారు రెండు నెలల నుంచి మృతి చెందిన భవానీ పక్షముగా కొన్ని ప్రజా సంఘాలు ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ భవాని కుటుంబానికి న్యాయం జరగలేదని ఈనెల లో గత మూడు రోజుల నుంచి అమలాపురం కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పక్కన మరో ఉద్యమానికి తెర లేపారు. ఈ కార్యక్రమంలో ఈరోజు ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు డా,, ఎం,ఏ, కె, భీమారావు. భవాని కి మద్దతుగా నిలిచిన ఉద్యమ శిబిరానికి చేరుకుని , పంచాయతీ కార్యదర్శి రొడ్డా భవాని ఆత్మహత్య చేసుకునేందుకు గురిచేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ప్రధాన నిడుతుడు రాంబాబు ను ,ఈ కేసుతో సంభందం ఉన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చెయాలమని , తక్షణమే ఆమె మృతిపై జ్యూడిషల్ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పెనిపే రాధాకృష్ణ , %ంఎ% వెల్ఫేర్ నాయకులు, మరియు బి యస్పీ నాయకులు , ప్రజా సంఘాలుసంఘీభావం తెలియజేసారు.

వినాయకుడిని దర్శించుకున్న పరమట శ్యామ్ కుమార్

అమలాపురం(ప్రజా పాలన):అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామం లోని జమ్మిచెట్టు వద్ద గల వినాయక స్వామి ఆలయకమిటి ఆహ్వానం మేరకు ఆదివారంతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు – సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ స్వామివారినిదర్శించుకున్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి సత్తిబాబు, దంగుడుబియ్యం మాణిక్యాలరావు, నల్లా శ్రీహరి,నల్లా యేసు,పరమట శివతదితరులు పాల్గొన్నారు.

బీ ఫార్మ్ ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు: జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్

కారంపూడి సెప్టెంబర్11ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సురేష్ యాదవ్ మాట్లాడుతూ కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలి అని మాజీ మంత్రి కొడాలి నాని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబం పై చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్నాయి అని కొడాలి నాని అనే వాడు విశ్వాసం లేని కుక్క అని విమర్శించారు. నీకు బీ ఫార్మ్ ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడు గురించి ఇలా మాట్లాడటానికి సిగ్గు లేదా అని విమర్శించారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు కుమార్తె గురించి మాట్లాడే అర్హత నీకు వుందా అని వారు ప్రశ్నించారు. మంత్రి పదవి పోయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్న నీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర లోనే ఉన్నాయి. ఇతరుల పుట్టుక గురించి మాట్లాడే నువ్వు నీ పుట్టుక గురించి తెలుసుకో రా లుచ్చాఅనివిమర్శించారు. ఓటమి తప్పదు అని గ్రహించి అవాకులు చవాకులుమాట్లాడుతున్నారు అని అన్నారు. నోరు అదుపులో పెట్టుకో లేదంటే నడి రోడ్డు మీద బట్టలు విప్పి కొట్టే రోజులు దగ్గర లోనే ఉన్నాయి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరు అంజయ్య,చప్పిడి రాము,పంగులూరు పుల్లయ్య,తండా మస్తాన్ జాని,కటీకల బాలకృష్ణ,దోర్నాల బ్రహ్మ రెడ్డి,తుపాకుల రత్తయ్య,బొల్నేది మల్లిఖార్జున,%అంట% రాష్ట్ర కార్యదర్శి పంగులూరు లక్ష్మయ్య ,%అంట% జిల్లా కార్యదర్శి సాయి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాశంకరికి జనసేన నేతల అభినందనలు

నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :వైద్య కళాశాలలలో ప్రవేశాలకోసం ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలలో పట్టణంలోని 31 వ వార్డు చినమామిడిపల్లికి చెందిన జొన్నల శ్రీనివాసరావు, లక్ష్మీ దంపతుల కుమార్తె జొన్నల దుర్గాశంకరి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మెడికల్ సీటు సాధించిన సందర్భంగా నియోజవర్గ జనసేన పార్టీ నాయకుడు చాగంటి మురళీకృష్ణ పార్టీ నేతలతో కలిసి ఆదివారం దుర్గాశంకరి నివాసంలో దుర్గాశంకరికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ జొన్నల శ్రీనివాసరావు, శ్రీ లక్ష్మీ దంపతుల కుమారుడు బాలశివరామకృష్ణ, కుమార్తె దుర్గాశంకరిలు క్రమశిక్షణ, అంకితభావంతో విద్యనభ్యసించి అత్యుత్తమ ప్రతిభతో మెడికల్ సీట్లను సాధించి తమ లక్ష్యాలను చేరుకోవడం అభినందనీయమని అన్నారు. వీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణకు దుర్గా శంకరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు ఆకుల వెంకటస్వామి, అడ్డాల నాగేశ్వరరావు, దివి సత్యన్ తదితరులు పాల్గొన్నారు.

బోన్ కేన్సర్‌కు ఆధునిక చికిత్స

హైదరాబాద్ సిటీ: ఎంఎన్‌జే కేన్సర్ ఇనిస్టిట్యూట్‌లో ఇప్పుడు బోన్ కేన్సర్‌కు ఆధునిక చికిత్స అందుతోంది. 3డీ టెక్నాలజీ ప్రాసెస్‌లో జాయింట్ రీప్లేసమెంట్ చికిత్సలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరు రోగులకు ఈ విధానంలో చికిత్సలు అందించారు. ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రావడంతో ముందుగానే కేన్సర్‌ను గుర్తించి ఎముకలు తొలగించకుండా చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. రోగం ముదిరితే మాత్రం దెబ్బతిన్న ఎముకల భాగాన్ని తొలగించి కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేయాలని ఎంఎన్‌జే కేన్సర్ ఇనిస్టిట్యూట్ ఆస్పత్రి వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ఎముకలు తొలగించకుండా.. ఎముకలకు కేన్సర్ సోకితే మందులతో నయం కాని పరిస్థితుల్లో వాటిని తొలగించాల్సి ఉంటుంది. లేకపోతే కేన్సర్ మిగతా ఎముక భాగాలకు కూడా విస్తరించి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. కేన్సర్ సోకిన తుంటి, ఎల్‌బో, భుజం, కీళ్లు, మణికట్టు భాగాల్లో ఎముకలను తొలగించి కృత్రిమ ఎముకను అమర్చాల్సి ఉంటుంది. ఈ విధానంలో ఎముక ఆకారం, పరిమాణం సరిగ్గా లేకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చేవి. రోగులు అవస్థలు పడాల్సి వచ్చేది. కొన్ని సార్లు మరో సారి సర్జరీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడేవి. ఇప్పుడు 3డీ టెక్నాలజీ ద్వారా తొలగించిన ఎముక మాదిరిగానే అదే ఆకృతి, పరిమాణంలో కృత్రిమ ఎముకను ఏర్పాటు చేస్తున్నారు. కచ్చితమైన కొలతలను తీసుకుని సరిగ్గా అమరేలా కొత్త ఎముకను తయారు చేస్తున్నారు. ఆర్డర్ ఇచ్చి తయారు చేయిస్తాంకేన్సర్ సోకిన ఎముకను తొలగించి, కృత్రిమంగా ఏర్పాటు చేయాల్సి వస్తే అది రోగుల కదలికలకు అనువుగా ఉండాలి. బెంగళూర్, పుణెల్లో ఆర్డర్ ఇచ్చి కృత్రిమ ఎముకను తయారు చేయిస్తున్నాం. ఇక్కడి వైద్యులు దానిని 3డీ ప్రాసెసలో అమరుస్తారు. ఈ విధానానికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ. లక్ష నుంచి నాలుగు లక్షల రూపాయల వ్యయం అవుతుంది. ఎంఎన్‌జే ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఇలాంటి వైద్యం అందిస్తున్నాం.

పెద్దలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా..?

65 ఏళ్ల అమ్మ మెట్లెక్కేటప్పుడు ఆయాసపడుతున్నా, 70 ఏళ్ల నాన్న కీళ్ల నొప్పులతో వాకింగ్ మానేసినా, 'పైబడే వయసులో ఇవన్నీ సహజమేలే!' అనుకుంటాం. మనమే కాదు, పెద్దవాళ్లైపోతున్న మన తల్లితండ్రులూ అలానే అనుకుని, సర్దుకుపోతూ ఉంటారు. అయితే పెద్దల పెరిగే వయసునూ, శారీరక ఇబ్బందులనూ కలిపి చూడడం కరెక్టేనా? పెద్దల అవసరాలను గమనిస్తూ, వాటికి తగిన పరిసరాలతో నాణ్యమైన జీవితాన్ని అందించవలసిన బాధ్యత మనది కాదా? అందుకు ఏం చేయాలి? ఎలా నడుచుకోవాలి? చిన్న, మధ్య వయస్కులతో పోలిస్తే, పెద్దల్లో వ్యాధినిరోధకశక్తి తక్కువ. కాబట్టి ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు సోకినప్పుడు, వారిలో లక్షణాలు కనిపించవచ్చు, కనిపించక పోవచ్చు. కాబట్టి పెద్దలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించడం మేలు. అందుకోసం ఏడాదికోసారి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయిస్తూ ఉండాలి. ఆ పరీక్షలు ఏవంటే... మధుమేహం హైపర్ టెన్షన్‌కొలెస్ట్రాల్‌గుండె (ఇ.సి.జి, 2డి ఎకొ)కంప్లీట్ బ్లడ్ పిక్చర్ మూత్రపిండాలు, కాలేయం థైరాయిడ్ క్యాల్షియం ఎలక్ట్రాలైట్స్ అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కుటుంబ చరిత్రలో కేన్సర్ ఉంటే, 65 ఏళ్ల నుంచే కేన్సర్ స్క్రీనింగ్‌ఓ కన్నేసి, కనిపెట్టి...ఒళ్లునొప్పులు, నీరసం లాంటి సమస్యలు పెరిగే వయసులో సహజమేననే అభిప్రాయంలో పెద్దలుంటారు. దాంతో ఇబ్బంది కలుగుతున్నా, తమ అసౌకర్యాల గురించి కుటుంబసభ్యులతో పంచుకోరు. కాబట్టి మాటల సందర్భాల్లో పెద్దలను కొన్ని లక్షణాల గురించి ఆరా తీయాలి. పూర్వం చేయగలిగిన పనులు చేసుకోలేకపోతున్నారా? అనేదీ గమనించాలి. పెద్ద వయసుతో ముడిపడి ఉండే శారీరక అసౌకర్యాల గురించి కొన్ని ప్రశ్నలను అడగాలి. అడగవలసినవి... మునుపటిలా మెట్లు ఎక్కగలుగుతున్నారా? ఆయాసం, కీళ్ల నొప్పులు లాంటి అసౌకర్యాలు ఉన్నాయా? మలబద్ధకం, నీళ్ల విరోచనాలు, మూత్ర విసర్జన సమస్యలు ఉన్నాయా?గమనించవలసినవిబరువు తగ్గే ప్రయత్నం చేయకపోయినా, ఆరు నెలల వ్యవధిలో మొత్తం శరీర బరువులో 10శాతం తగ్గుదల కనిపిస్తోందా?ఎముకలు అరగడం మూలంగా ఎత్తు తగ్గుతున్నారా? చిన్న తాకిడికే ఎముకలు చిట్లుతున్నాయా? దైనందిన కార్యకలాపాల్లో ఇతరుల మీద ఆధారపడే తీవ్రత పెరిగిందా? అసలు కారణం ఆరా...పెద్దల దైనందిన కార్యకలాపాల్లో తేడాలు చోటు చేసుకుంటే, వాటిని చూసీచూడనట్టు వదిలేయకూడదు. ఆ తేడాలకు కారణం కచ్చితంగా ఆరోగ్యానికీ, పెరిగే వయసుకూ ముడిపడి ఉండాలనే నియమం కూడా లేదు. ఉదాహరణకు మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతుంటే అందుకు ఆయాసం కారణం కావచ్చు, కీళ్ల నొప్పులు కారణం కావచ్చు. మెట్లెక్కితే కింద పడిపోతానేమో అనే కారణం కూడా అయి ఉండవచ్చు. మెట్లెక్కేటప్పుడు కలిగే ఆయాసానికి కారణాలు ఊపిరితిత్తుల్లో లేదా గుండెలో ఉండవచ్చు. రక్తహీనత ఉన్నా ఆయాసం తలెత్తవచ్చు. కాబట్టి లక్షణాలకు మూల కారణాన్ని కనిపెట్టి చికిత్స అందించడం అవసరం. కొన్ని సందర్భాల్లో వేరొకరి మీద వీలైనంత తక్కువగా ఆధారపడుతూ దైనందిన జీవితాన్ని నాణ్యంగా గడపగలిగేలా పెద్దలకు కౌన్సెలింగ్ కూడా అవసరం పడవచ్చు. ఇలాంటి సందర్భాల్లో రీహ్యాబిలిటేషన్ తోడ్పడుతుంది. ప్రకృతిసిద్ధ పోషకాలే ప్రధానంపెద్దలకిచ్చే ఆహారం పోషక ప్రధానంగా ఉండాలి. ధాన్యాలు (అన్నం, గోధుమలు, రాగులు మొదలైనవి) ఎక్కువగా ఇవ్వాలి. పాలిష్ పట్టిన పదార్థాలు, నిల్వ ఉండే పదార్థాలు ఇవ్వకూడదు. తాజాగా వండినవి తినిపించాలి. పెద్దల్లో పోషకాల శోషణ తక్కువ. కాబట్టి కొన్ని సప్లిమెంట్లు కూడా ఇవ్వవలసి ఉంటుంది. విటమిన్ డి, క్యాల్షియం తప్పనిసరి. ఐరన్, మల్టీ విటమిన్ టాబ్లెట్లు తప్పనిసరి కాకపోయినా, కొందరికి అవసరం ఉండవచ్చు. సరిపడా ద్రవాహారం తీసుకోవాలి. మైదాతో తయారైన బిస్కెట్లు, బేకరీలో తయారైన పదార్థాలు, నూనెలో ముంచి వేయించినవి, అదనంగా ఉప్పు కలిపిన చిప్స్, నిల్వ పచ్చళ్లు లాంటివి పెద్దలకు ఇవ్వకూడదు. వీటికి బదులుగా ఇంట్లో వండే పదార్థాలన్నీ మితంగా తినిపించవచ్చు. అయితే పెద్దల ఆరోగ్య పరిస్థితులకు తగ్గట్టు, వైద్యులు సూచించే ఆహార నియమాలను తప్పక పాటించాలి.

హెర్పిస్ ఛాయలే ఉండవు..!

జ్వరం, ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు, జననావయవాల్లో మంట, దురద హెర్పిస్ లక్షణాలు. మందులు వాడినప్పుడు తగ్గినట్టే తగ్గి తిరగబెడుతూ ఉంటుంది. అయితే ఆధునిక హోమియో చికిత్సతో హెర్పిస్ ఛాయలే లేకుండా చేయవచ్చని అంటున్నారు ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ మధు వారణాశి.

అతి సూక్ష్మమైన హెర్పిస్ సింప్లెక్స్ అనే వైరస్‌లో హెచ్ఎస్‌వి 1, హెచ్ఎస్‌వి 2 అనే రెండు రకాలుంటాయి. హెచ్ఎస్‌వి 1 నోటి దగ్గర పెదవుల చుట్టూ తెల్లని నీటి పొక్కుల రూపంలో బయల్పడుతుంది. పిల్లల్లో కనిపించే ఈ వ్యాధి వచ్చి పోతూ ఉంటుంది. జననావయవాల దగ్గర పొక్కులతో బయల్పడే హెచ్ఎస్‌వి 2 జెనైటల్ హెర్పిస్. కలయిక సమయంలో చర్మం చిట్లినప్పుడు పుండ్లు, గాయాల ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వైరస్ వెన్నెముక చివర, శాక్రమ్ నాడుల సముదాయంలో తిష్ఠవేసి నిద్రావస్థలో ఉండిపోతుంది. రోగనిరోధకశక్తి బలహీనపడినప్పుడు, మానసిక, శారీరక ఒత్తిళ్లు పెరిగినప్పుడు, వాతావరణ పరిస్థితులు మారినప్పుడు లేదా తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఈ వ్యాధి సుడిగాలిలా విజృంభిస్తుంది.

లక్షణాలు: తొలిదశలో జననాంగంలో నొప్పి, మంట, ఒళ్లు నొప్పులు, గజ్జల్లో, చంకల్లో గడ్డలు ఏర్పడతాయి. లైంగిక అవయవాలపై చిన్న నీటి పొక్కులు ఏర్పడతాయి. ఇవి మూడు రోజుల్లో పగిలి పుండ్లుగా మారతాయి. కొంతమందిలో తగ్గుతూ, తలెత్తుతూ రికరెంట్ ఎటాక్స్‌తో వేధిస్తుంది.

హెర్పిస్ రికరెంట్ అటాక్స్: ఈ రకం ఎటాక్స్‌లో లక్షణాల తీవ్రత తక్కువ. అయితే పుండ్లు పగిలి, మానిపోయినా, వాటి నుంచి వచ్చిన రసిక లైంగిక సంపర్కం ద్వారా ఇతరులకు అంటుకునే ప్రమాదం ఉంటుంది. స్త్రీలలో నెలసరి రక్తస్రావం కారణంగా పొక్కులు ఉన్నా తెలియవు. పైకి కనిపించకపోయినా లోలోపల హెర్పిస్ ఉంటుంది.

నిర్ధారణ ఇలా...అవరిచిత వ్యక్తులతో లైంగికంగా కలిసిన వారం రోజుల్లో నీటి పొక్కులు ఏర్పడి తగ్గి, మళ్లీ తలెత్తుతాయి. పీసీఆర్ టెస్ట్, హెచ్ఎస్‌వి 1, 2, ఐజీజీ, ఐజీఎమ్ వంటి పరీక్షలతో ఈ వ్యాధిని నిర్ధారించవచ్చు. పుండ్ల దగ్గరి స్రావాలు సేకరించి కల్చర్ టెస్ట్, డీఎన్ఎ టెస్ట్, యూరిన్ టెస్ట్ పరీక్షలతో కూడా నిర్ధారించుకోవచ్చు.

దుష్పరిణామాలుగర్భిణులకు మొదటి నెలలో హెర్పిస్ సోకితే గర్భస్రావం జరిగే అవకాశాలు ఎక్కువ. ప్రసవ సమయంలో పుట్టే పిల్లలకు తల్లి నుంచి సోకుతుంది. దీన్నే నియోనాటల్ హెర్పిస్ అంటారు. వెన్నెముకలోని నాడీ మండలానికి హెర్పిస్ సోకితే అంగస్తంభన సమస్య ఎదురుకావచ్చు. కొందరికి నాడీమండలంలో హెర్పిస్ వచ్చి మెనింగ్జయిటిస్‌కు కారణం కావచ్చు.

హోమియో చికిత్సమూల కారణాన్ని తొలగించే హోమియో చికిత్సతో అద్భుతమైన పరిష్కారం దక్కుతుంది. ఈ చికిత్స రోగనిరోధకవ్యవస్థను బలపరిచి సులువుగా వ్యాధిని నివారిస్తుంది. అనుభవజ్ఞులైన హోమియో వైద్యుల నేతృత్వంలో చికిత్స తీసుకుంటే హెర్పిస్ ఛాయలే లేకుండా పోతాయి.

ఒత్తిడి నుంచి బయటపడేందుకు!

మానసికి ఒత్తిడి ఆరోగ్యం మీద, రోజూవారి పనుల మీద తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఒత్తిడి తాలూకు లక్షణాలను గమనిస్తూ, ఆహారంతో పాటు జీవనశైలి పరంగా కొన్ని మార్పులు చేసుకుంటూ నిపుణుల సలహాలు పాటిస్తూ ఎవరికి వారు సొంతంగా ఈ సమస్యను అధిగమించవచ్చని అంటున్నారు క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ శ్వేతా శర్మ. ఒత్తిడిని జయించేందుకు ఆమె చేస్తున్న సూచనలు ఏమిటంటే...ముందుగా చేయాల్సిందేమంటే మీ భావాలను, మీరు దిగులుగా ఉండడాన్ని ఒప్పుకోవాలి. అప్పుడే ఒత్తిడి నుంచి బయటపడేందుకు చర్యలు మొదలుపెట్టడం సాధ్యమవుతుంది.ఎల్లప్పుడూ సానుకూల ఆలోచనలతో ఉండాలి. ప్రస్తుతం మీరు చేయగలిగే పనుల మీద దృష్టి పెట్టాలి. ఏది శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలానే ఒత్తిడికి సరైన చికిత్స, స్నేహితులు, కుటుంబసభ్యుల సహకారంతో బయటపడొచ్చనే సంగతి మరచిపోవద్దు.మానసిక ఒత్తిడికి గురయినప్పుడు బయటకు మాట్లాడడం చాలా ముఖ్యం. ఎలాంటి భయాలు పెట్టుకోకుండా మీ పరిస్థితి గురించి వివరించి, తొందరగా నిపుణుల సాయం తీసుకోవాలి.ఆహారం, నిద్ర విషయంలో సమయపాలన కచ్చితంగా పాటించాలి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. అలానే గట్టిగా శ్వాసతీసుకోవడం ద్వారా కొంత తేలికగా అనిపిస్తుంది. మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకునేందుకు మీ అభిరుచులను కొనసాగించాలి. మీ పెంపుడు జంతువుతో ఆడుకోవడం, నచ్చిన సంగీతం వినడం, వంట చేయడం... ఇలా మీకు ఇష్టమైన పనులు చేయడం ద్వారా ఒత్తిడి ప్రభావం తగ్గిపోతుంది.సరైన ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ వ్యాయామం చేయాలి.

రక్తవృద్ధి కోసం...

వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు గురయ్యేలా శరీరాన్ని నీరసింపజేసే సమస్య...'రక్తహీనత'! తీవ్రమైన ఇబ్బందులు కలిగించకపోయినా, జీవన నాణ్యతను కుంగదీయగలదు. కాబట్టి రక్తం తగ్గకుండా ఆహారపుటలవాట్లు అలవరుచుకోవాలి!తగినంత రక్తం ఉన్నప్పుడే శరీరంలోని కణాలకు ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరిగి జీవక్రియలు చురుగ్గా, సజావుగా సాగుతూ ఉంటాయి. శక్తి సక్రమంగా కొనసాగుతుంది. ఆలోచనల్లో స్పష్టత ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే తింటున్న ఆహారంలో ఐరన్ తగుమాత్రంగా ఉంటుందో లేదో గమనించుకోవాలి. కానీ ఎక్కువ శాతం మంది ఆహారం ఆకలి తీర్చేలా ఉంటే చాలనుకుంటారు. దాన్లో రక్తవృద్ధికి తోడ్పడే ఇనుము ఉందో, లేదో తెలుసుకోరు. ఏ పదార్థాల్లో ఐరన్ ఎక్కువ ఉంటుందనే అవగాహనా ఉండదు. ఫలితంగా అనీమియా బారిన పడుతూ ఉంటారు. ఈ సమస్య తీవ్రమైన లక్షణాలను బయల్పరచదు. ఆ లక్షణాలు కూడా అత్యంత సాధారమైనవిగా కనిపిస్తాయి.

కండరాలు అదరడం

విరుగుడు ఇలా...

ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో చేర్చుకోవాలి.అంజీర్, గోంగూర, బచ్చలి కూర ఎక్కువగా తినాలిజీడిపప్పు, బాదం తింటూ ఉండాలి.పొట్టు తీయని ధాన్యం, రాగులు, సజ్జలు ఆహారంలో చేర్చుకోవాలి.

ప్రారంభ దశలో గుర్తిస్తే ఎండోమెట్రియల్ క్యాన్సర్‌కు చెక్ పెట్టొచ్చు



గర్భనంచి లోవలి పొరే ఎండోమెట్రియం. ప్రతి నెలా నెలసరికి ముందు ఈ పొర గర్భధారణకు అనువుగా మందంగా మారుతుంది. గర్భధారణ జరగనప్పుడు నెలసరి స్రావంతో బయటకు వచ్చేస్తుంది. ఈ ఎండోమెట్రియల్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు జరగడం వల్ల పొర పలుచనై సంతానలేమికి దారి తీస్తుంది. సాధారణంగా మెనోపాజ్ దశలో ఈ పొర పలుచగా మారిపోతుంది. పిల్లలను కనే వయసులో ఈస్ట్రోజన్ హార్మోన్ ఎక్కువై పొర మందంగా మారితే, ప్రొజెస్టరాన్ హార్మోన్ ఎక్కువగా ఉండే గర్భనిరోధక మాత్రలు వాడడం వల్ల పలుచగానూ మారుతుంది. గర్భధారణ సమయంలో మందంగా మారే ఈ పొర ద్వారా గర్భంలో పెరిగే బిడ్డకు పోషకాలు, ఆక్సిజన్ అందుతాయి. కాబట్టే సంతానలేమితో బాధపడేవారు, కృత్రిమ గర్భధారణను ఆశ్రయించేవారికి ఈ పొర మందాన్ని నిర్ధారించే పరీక్షలు చేపడతారు. 6 నుంచి 14 మిల్లీమీటర్ల మందంతో ఉండవలసిన ఈ పొర, అవసరానికి మించి ఎక్కువ మందంగా ఉన్నా, పలుచగా ఉన్నా, ఎండోమెట్రియల్ క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. ఫైబ్రాయిడ్లు, సిస్ట్‌లు, ఎండోమెట్రియోసిస్ లాంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు. 55 నుంచి 65 ఏళ్ల మహిళల్లో ఎండోమెట్రియల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

వ్యాధి నిర్ధారణ పరీక్షలుఎండోమెట్రియాసిస్, యుటెరైన్, ఫైబ్రాయిడ్స్, గర్భసంచి క్యాన్సర్ లక్షణాలన్నీ ఒకేలా ఉంటాయి. కాబట్టి ఈ లక్షణాలు కనిపించిన వాళ్లకు పాప్‌స్మియర్‌తో పాటు, ఎండోమెట్రియల్ బయాప్సీ, హిస్టరోస్కోపీ, అల్ట్రాసౌండ్ మొదలైన పరీక్షలు చేయించవలసి ఉంటుంది.

చికిత్సా విధానాలులక్షణాలు కనిపించిన వెంటనే ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే, మంచి ఫలితాలు ఉంటాయి. ప్రారంభ దశలోనే వ్యాధిని కనిపెడితే, మందులతో వ్యాధిని నియంత్రించవచ్చు. వ్యాధి మొదటి దశ దాటితే శస్త్రచికిత్స తప్పదు. ఆరోగ్య పరిస్థితి ఆధారంగా మొదటి దశలో కీహోల్ సర్జరీ చేయవచ్చు. మొదటి దశ దాటి వ్యాధి ముదిరినప్పుడు, గర్భాశయాన్ని తొలగించి, వ్యాధి దశ ఆధారంగా కీమోథెరపీ, రేడియో థెరపీలను ఇవ్వవలసి ఉంటుంది. వ్యాధి తీవ్రత ఆధారంగా హార్మోన్ థెరపీ కూడా ఇవ్వవచ్చు.

ఈ జాగ్రత్తలు పాటించాలిరొమ్ము క్యాన్సర్‌కు ''టోమాక్సిఫెన్'' మందులు వాడిన మహిళలు, ఇతర కారణాలతో నడుము ప్రదేశానికి రేడియేషన్ థెరపీ తీసుకున్నవారు, హార్మోన్ థెరపీ ఎక్కువగా తీసుకున్నవారు, 55 ఏళ్లు పైబడినా నెలసరి ఆగనివారు, ధూమపానం చేసేవారు తగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. క్రమం తప్పకుండా పాప్‌స్మియర్, అల్ట్రాసౌండ్, కాల్పోస్కోపీ వంటి పరీక్షలు చేయించుకోవాలి.

చికిత్సకు లొంగని వ్యాధులు కూడా ఇలా చేస్తే నయమవుతాయి..

యోగాసనాలు శరీరాన్నీ, ధ్యానం మనసునీ నియంత్రించి, జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. సాధారణ చికిత్సకు లొంగని కొన్ని వ్యాధులు యోగాభ్యాసంతో అదుపులోకొస్తున్నట్టు పలు పరిశోధనల్లో రుజువైంది.యాంగ్జయిటీ, డిప్రెషన్ఒత్తిడికి లోనయినప్పుడు శరీరంలో జరిగే మార్పులను నియంత్రించటం ద్వారా ఆ ప్రభావం శరీరంపై పడకుండా కాపాడటంలో యోగా సమర్థనీయమైనది. యోగా వల్ల స్ట్రెస్ రెస్పాన్స్ సిస్టమ్ పనితీరు క్రమబద్ధమై రక్తపోటు తగ్గటం, గుండె స్థిరంగా కొట్టుకోవటం, శ్వాస మెరుగవటంలాంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటి వల్ల ఎలాంటి మందులతో పనిలేకుండానే ఆందోళన, డిప్రెషన్‌లాంటి మానసిక రుగ్మతలు యోగాతో అదుపులోకొస్తాయ్ఇంద్రియ నిగ్రహశక్తి, ఏకాగ్రతజీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు, మానసిక ఒత్తిడులు దైనందిన జీవితంలో చేసే చిన్న చిన్న పనుల మీద ఏకాగ్రత లోపించటానికి కారణమవుతూ ఉంటాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియక సతమతమవుతూ ఉంటాం. యోగా మనసులోని గజిబిజి ఆలోచనలను పారదోలి పంచేంద్రియాలకు సాంత్వన అందిస్తుంది. మెదడులోని నిరంతర గందరగోళాన్ని వదిలించి ధ్యాసను మళ్లిస్తే ఏకాగ్రత కుదరటంతోపాటు ఇంద్రియ నిగ్రహశక్తి మెరుగవుతుందని స్వానుభవంలో తెలుస్తుంది. ఇది యోగాతోనే సాధ్యపడుతుంది. ఎముకలు, కండరాలుయోగాసనాల ద్వారా కండరాలు, ఎముకలు, కీళ్లు వాటి పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు వాడే వీలుంటుంది. యోగాసనాల వల్ల కీళ్ల మధ్య ఉండే మెత్తని మృదులాస్థి సాగి, దగ్గరవుతూ ఉంటుంది. ఇలా యోగాలో జరగటం వల్ల కార్టిలేజ్‌కు కొత్త పోషకాలు అంది,, కదలికలకు అనుగుణంగా కీళ్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా వంగగలుగుతాయి. ఫలితంగా మృదులాస్థి క్షీణించి కీళ్లు అరిగిపోవటమనే సమస్య తలెత్తదు.

సినిమాసోధ

అమ్మ పాత్రలో అమల ఓ అద్భుతం!

వెండి తెరపై అమ్మ పాత్ర ఎవరు పోషించిన అందమే. కానీ ఆ అందం అద్భుతం అవ్వాలంటే? పాత్ర గొప్పతనంతో పాటు ఫేం కూడా కీలకమే. అమ్మ పాత్రలు ప్రతీ సినిమాలో సహజంగా కనిపించేవే. కానీ ప్రత్యేకంగా మామ్ రోల్స్ ని అద్భుతంగా చూపించాల్సిన కథలు కొన్ని ఉంటాయి. అలాంటి సినిమా పాత్రలకి కొంత మంది నటులే పర్ఫెక్ట్ గా సూటవుతారు. వాళ్లు మాత్రమే న్యాయం చేయగల్గుతారు అనిపిస్తుంది. ఇటీవలి కాలంలో రిలీజ్ అయిన సినిమాల్లో అలాంటి రోల్ ఏదైనా ఉంది? అంటే కచ్చితంగా అక్కినేని అమల గురించి మాట్లాడుకోవాల్సిందే. అవును శర్వానంద్ హీరోగా నటించిన ఒకే ఒక్క జీవితంలో అమల శర్వాకి అమ్మ పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. టైం ట్రావెల్ నేపథ్యంతో సాగిన చిత్రం మంచి సక్సెస్ అయింది. ఇందులో శర్వానంద్.. ప్రియదర్శి...వెన్నెల కిషోర్ పాత్రలతో పాటు....శర్వా తల్లిదండ్రుల పాత్రకు చాలా ప్రాధాన్యత కనినపిస్తుంది. అందులోనూ మామ్ రోల్ పోషించిన అమల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాలి. అమ్మ పాత్రలో అమల ఒదిగిప్పోరు. పాత్రలో పరకాయ ప్రవేశం చేసారు. ఇప్పటివరకూ అమల నటిగా చాలా సినిమాలు చేసారు. కానీ ఈ సినిమాలో మామ్ రోల్ మాత్రం ఎప్పటికీ మర్చిపోలేని పాత్రగా ప్రేక్షకులు భావిస్తున్నారు. కుట్లు తల్లిగా అమల అభినయించిన తీరు ప్రశంసనీయం. తెరపై అమ్మ పాత్రని ఇంత అందంగా చూపించవచ్చా? అన్న భావన కల్గింది. దర్శకుడు శ్రీకార్తిక్ ఆ పాత్రను అంత అందంగా..అద్భుతంగా రాసుకోవడంతోనే అది సాధ్యమైంది. సాధారణంగా మామ్-సన్ రోల్ ని హాస్యాస్పదంగా మలిస్తేనే కమర్షియల్ పంథాలో వర్కౌట్ అవుతుంది . మరీ సెంటిమెంట్ జొప్పిస్తే బోరింగ్ అనిపిస్తుంది. కానీ అమల-శర్వా మధ్య సన్నివేశాలు సెంటిమెంట్ తోనే ఎంతో హృద్యంగా మలిచి సినిమా సక్సెస్ లో భాగం చేసారు. ఇది కేవలం దర్శకుడి విజన్ తోనే అది సాధ్యమైంది. మామ్ పాత్ర అమలని దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేసినట్లే కనిపిస్తుంది. ఇవన్ని కింగ్ నాగార్జునపై సైతం ఎంతో బలంగా పనిచేసాయని చెప్పొచ్చు. బహుశా నాగ్ అందుకేనేమో ప్రీమియర్ అనంతరం కన్నీళ్లు చెమర్చారు. ఓసినిమా చూసి ఇలా కంట నీళ్లు తెచ్చుకోవడం అంటే చిన్న విషయం కాదు. తెరపై ఆ పాత్రల ప్రభావం రియల్ లైఫ్ లో చూస్తే తప్ప అంతటి ప్రభావితం చెందడం కష్టం. వాటన్నింటిని దర్శకుడు ఎంతో తెలివిగా ఎగ్జిక్యూట్ చేసి ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసాడు. ఇకపై అమ్మ పాత్రలంటే? దర్శకులందరికీ అమల మాత్రమే గుర్తుకొస్తారేమే. ఏది ఏమైనా ? అమల కెరీర్ లో మాత్రం నిలిచిపోయే గొప్ప పాత్రగా చెప్పొచ్చు.

మళ్లీ మహేష్ కి టచ్ లో సందీప్!

సూపర్ స్టార్ మహేష్-సందీప్ వంగ మధ్య మళ్లీ స్క్రిప్ట్ డిస్కషన్స్ మొదలయ్యాయా? ఆగిపోయిందనుకుంటోన్న ప్రాజెక్ట్ పట్టాలెక్కే దిశగా ద్వయం పావులు కదుపుతోందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ఆ మధ్య మహేష్ తో సందీప్ సినిమా చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. మహేష్ కి సందీప్ కథ వినిపించడం... అందులో ఆయన మార్పులో కోరడం .. ఆ వెర్షన్స్ సైతం వినిపించడం..చివరిగా స్క్రిప్ట్ ఒకే అవ్వలేదంటూ మీడియాలో కథనాలు వెలువడటం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది. అటుపై సందీప్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పిరిట్ కథ ఒకే చేయడం జరిగింది. దీంతో మహేష్ సినిమా టాపిక్ పూర్తిగా పక్కకు పోయింది. మహేష్ కూడా త్రివిక్రమ్..రాజమౌళి సినిమాకి డేట్లు కేటాయించడంతో...ఇప్పట్లో సందీప్ తో సినిమా జరిగేది కాదని దాదాపు అంతా ఓ అంచనాకి వచ్చేసారు. అయితే సందీప్ మాత్రం విషయాన్ని లైట్ తీసుకున్నట్లు లేదని తాజా సంకేతాల్ని బట్టి తెలుస్తోంది. ఇటీవలే సందీప్ వంగ నేరుగా మహేష్ ఇంటికి వెళ్లారుట. ఆ సమయంలో మహేష్ తో పాటు నమ్రత కూడా ఉన్నారుట. ఇద్దరితో సందీప్ రెండు గంటల పాటు మాట మంతి చేసినట్లు సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. మరి ఈ భేటి లో స్క్రిప్ట్ డిస్కషన్ జరి గిందా? ఇంకేదైనా విషయంపై కలిసారా? అన్నది క్లారిటీ లేదు గానీ...సందీప్ మాత్రం మహేష్ ఫ్యామిలీకి టచ్ లోనే ఉన్నట్లు తెలుస్తోంది. మహేష్ ని తన కథతో మెప్పించడం సాధ్యం కాదని..విసుగు చెందిన సందీప్ అతన్ని విడిచి పెట్టినట్లు మీడియా కథనాలు హీటెక్కించాయి. కానీ తాజా సన్నివేశం చూస్తుంటే? సందీప్ మాత్రం భగీరథ ప్రయత్నాన్నే అమలు చేసినట్లు కనిపిస్తుంది. మరి ఈ భేటి సినిమా కోసమే అయితే? సందీప్ రెండేళ్ల పాటు వెయిట్ చేయాల్సిందే. ప్రస్తుతం మహేష్ త్రివిక్రమ్ తో ఓ సినిమా చేస్తున్నారు. అది పూర్తికాగానే వచ్చే ఏడాది మిడ్ లో రాజమౌళి సినిమా ప్రారంభం అవుతంది. అది ఎప్పుడు పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అన్నది ఇప్పట్లో చెప్పడం కష్టం. ఆ తర్వాత సందీప్ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. సందీప్ కూడా డార్లింగ్ ప్రభాస్ తో స్పిరిట్ సినిమా పూర్తిచేయాల్సి ఉంది. ప్రస్తుతం సందీప్ వేర్వేరు సినిమాలో బిజీగా ఉన్నారు. బాలీవుడ్ లో యానిమల్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆ సినిమా షూట్ లో బిజీగా ఉన్నారు. యానిమల్ పూర్తికాగానే స్పిరిట్ షూట్ లో బిజీ అవుతారు. ఈ రెండు పూర్తయిన తర్వాత గానీ మహేష్ సినిమాపై క్లారిటీ రాదు.

బేబమ్మ అప్పుడే చంద్రముఖి అవ్వబోతుందా..!



హీరోయిన్స్ హర్రర్ సినిమాల్లో నటిస్తే ఎక్కువ శాతం మంది చంద్రముఖిలా నటించిందా... చంద్రముఖి పాత్రను డామినేట్ చేసిందా అన్నట్లుగానే చర్చించుకుంటారు. చంద్రముఖి సినిమాలో జ్యోతిక ఆ స్థాయిలో నటించి ఒక ట్రెండ్ సెట్ చేసింది. అందుకే ఫిల్మ్ మేకర్స్ అంతా కూడా తమ హర్రర్ సినిమాల్లో హీరోయిన్స్ ను ఆ స్థాయిలో చూపించేందుకు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. త్వరలో ఉప్పెన బ్యూటీ కూడా చంద్రముఖిలా మారబోతుందట. సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం... ప్రస్తుతం నాగ చైతన్య హీరోగా తమిళ దర్శకుడు వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఒక ద్వి భాష సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే. సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాల ప్రారంభం కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాగ చైతన్య కు జోడీగా బేబమ్మ కృతి శెట్టిని ఎంపిక చేయడం.. పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొనడం కూడా జరిగింది. వెంకట్ ప్రభు ఈ సినిమాలో కృతి శెట్టిని హర్రర్ టచ్ ఉండే పాత్రలో చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. దెయ్యం పాత్రలో కృతి శెట్టి ని చూపించడంతో పాటు.. కొన్ని సన్నివేశాల్లో చాలా అందంగా క్యూట్ గా చూపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. తెలుగు లో ఇప్పటికే మంచి గుర్తింపు దక్కించుకున్న కృతి శెట్టి అప్పుడే అలాంటి ప్రయోగాత్మక పాత్రను చేయడం చాలా పెద్ద విషయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కెరీర్ లో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్న కృతి శెట్టి ఈ సమయంలో దెయ్యం పాత్రలో నటించడం అనేది సాహస నిర్ణయం. దర్శకుడు వెంకట్ ప్రభు కూడా ఆమె పై ఎంత నమ్మకం ఉంటే ఆమెను ఈ పాత్రకు ఎంపిక చేసి ఉంటాడు అనేది మరి కొందరి అభిప్రాయం. మొత్తానికి బేబమ్మ అప్పుడే చంద్రముఖి తరహా పాత్ర చేయడం అనేది ఆమె అభిమానులకు కూడా ఒకింత ఆందోళన కలిగిస్తుందట.

సైమా లో సిక్స్ కొట్టి తగ్గేదేలే అనేసిన 'పుష్ప'

సౌత్ సినీ ప్రముఖులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే సైమా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం గత రాత్రి వైభవంగా జరిగింది. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బాలీవుడ్ స్టార్ రణ్వీర్ సింగ్.. యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్.. ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్.. విజయ్ దేవరకొండ.. యశ్ ఇంకా సౌత్ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు హాజరు అయ్యారు. సైమా 2022 అవార్డు వేడుకల్లో పుష్ప సినిమాకు ఏకంగా ఆరు అవార్డులు దక్కాయి. ఉత్తమ హీరోగా అల్లు అర్జున్ అవార్డును అందుకున్నాడు. ఉత్తమ సినిమాగా పుష్ప సినిమా కు గాను మైత్రి మూవీ మేకర్స్ వారు అవార్డును దక్కించుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా పుష్ప సినిమాకు గాను సుకుమార్.. ఉత్తమ సంగీత దర్శకుడిగా పుష్ప సినిమా ఆల్బంకి గాను దేవిశ్రీ ప్రసాద్ సైమా అవార్డులను అందుకున్నారు. ఇంకా ఉత్తమ సహాయ నటుడిగా పుష్ప సినిమాలోని కేశవ పాత్రలో నటించిన జగదీష్ కి అవార్డు దక్కింది. ఇక ఉత్తమ పాటల రచయిత కేటగిరిలో పుష్ప సినిమా పాటకు గాను చంద్రబోస్ అవార్డును దక్కించుకున్నాడు. మొత్తానికి ఈ ఏడాది అత్యధికంగా సైమా అవార్డులను సొంతం చేసుకున్న సినిమాగా పుష్ప సినిమా నిలిచింది. అవార్డుల్లోనే కాదు పుష్ప సినిమా వందల కోట్ల వసూళ్లను రాబట్టి కమర్షియల్ గా కూడా అద్భుత సినిమాగా నిలిచిన విషయం తెల్సిందే. నాలుగు వందల కోట్ల వసూళ్లు సాధించిన పుష్ప సినిమా యొక్క సీక్వెల్ కోసం దేశ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అతి త్వరలోనే పుష్ప 2 సినిమా షూటింగ్ ని ప్రారంభించి వచ్చే సమ్మర్ లో విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మాస్ రాజా ఈ స్పీడేంది బాస్?

మాస్ రాజా రవితేజ లో జెట్ స్పీడ్ కనిపిస్తూనే ఉంది. ఓవైపు బ్యాక్ టూ బ్యాక్ పరాజయాలు ఎదురైనా సినిమాల జోరు మాత్రం తగ్గలేదు. ఈ విషయంలోనే తగ్గేదేలే అంటూ దూసుకుపోతున్నారు. ప్రస్తుతం రవితేజ నటిస్తోన్న మూడు..నాలుగు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. ధమాకా..రావణాసూర..టైగర్ నాగేశ్వరర్ షూటింగ్ దశలో ఉన్నాయి. వాటి పనుల్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చూస్తున్నారు. ఇలా ఎంత బిజీగా ఉన్న రాజా కొత్త కమిట్ మెంట్ల జోరు మాత్రం తగ్గలేదు. దొరికిన సమయంలో కథలు వింటూ నచ్చిన స్క్రిప్ట్ ల్ని లాక్ చేస్తున్నారు. ఇటీవలే యంగ్ మేకర్ కం సినిమాటోగ్రాఫర్ కార్తిక్ ఘట్టమనేని చెప్పిన కథకి ఒకే చెప్పారు. ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాల షూటింగ్ పూర్తిచేసి ఈ ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మరో కొత్త సినిమాకి సంతకం చేసినట్లు తెలుస్తోంది. కమర్షియల్ డైరెక్టర్ సంపత్ నంది కథకి రాజా లాక్ అయినట్లు సమాచారం. ఇటీవలే సంపత్ రవితేజని కలిసి కథ వినిపించారటు. స్టోరీ నచ్చడంతో రాజా మరో ఆలోచన లేకుండా వెంటనే ఒకే చెప్పినట్లు సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్ టైనర్ అని అంటున్నారు. అయితే రవితేజ పాత్ర మాత్రం డిఫరెంట్ గా ఉంటుందిట. ఇప్పటికే ఈ కాంబినేషన్ లో గతంలో బెంగాల్ టైగర్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా ఆడింది. ఇందులో సంపత్ ఎలివేషన్ కి తగ్గ హీరోగా రవితేజ ఆద్యంతం మెప్పించారు. ఈ నేపథ్యంలో కాంబో పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం ఇద్దరు ఫ్లాప్ ల్లోనే ఉన్నారు. కొంత కాలంగా ఈ ద్వయానికి సరైన సక్సెస్ లేదు. ఇద్దరు విజయం క ఓసం భగీరథ ప్రయత్నం చేస్తున్నా ఫలించడం లేదు. మరి అలాంటి సమయంలో ఈ ద్వయం చేతులు కలుపుతుంది. మరి కాంబినేషన్ ఎంత వరకూ వర్కౌట్ అవుతుందో చూడాలి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ రావణాసూర పూర్తికాగానే ప్రారంభం అవుతుందని సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడే ఓ డౌట్ సైతం రెయిజ్ అవుతోంది. కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించనున్న ఈగిల్ కూడా రావణాసూర పూర్తయిన తర్వాత లాంచ్ అవుతుందని ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో రాజా ముందుగా ఏ దర్శకుడి చిత్రాన్ని ప్రారంభిస్తారు అన్న సస్పెన్స్ నెలకొంది. వీటిపై క్లారిటీ రావాలంటే రాజా నోరు విప్పాల్సిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం, పేదల అభివృద్ధి కొరకు, విద్య కొరకు, ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి, రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com